ఈనాటి
RNI-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 01 | ఆదివారం 28, సెప్టెంబర్- 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5

Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

## మూసీ ప్రవాహం ఉధృతం

**పరివాహక ప్రాంతం ప్రజలకు హెచ్చరిక**
**గత 30ఏళ్లలో ఎన్నడూ లేనంద వరద**
**మూసీ ప్రాంతంలో పర్యటించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్**



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10

మిగతా 2లో

బిఎస్ ఎన్ ఎల్

## శక్తివంతమైన వ్యవస్థ

- ప్రధాని దూర దృష్టితో అనేక సంస్కరణలు....
- ఆవిష్కరణలకు ఇదే అనుకూల సమయం...
- టెక్నాలజీ ప్రమోషన్స్‌లో ముందుంటాను..
- ప్రైవేటు నెట్ వర్కులకు దీటుగా పోటీ...
- దేశాన్ని నడిపించే సరైన నాయకుడు మోడీ...
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 730 ఆన్‌లైన్ సేవలు..
- బీఎస్ ఎన్‌ఎన్ ఎల్ దేశానికే దిశ నిర్దేశించే వ్యవస్థ..
- బిఎస్ ఎన్ ఎల్ 4జి సేవల ప్రారంభోత్సవంలో సిఎం..



**విజయవాడ,సెప్టెంబర్ 27 :** బీఎస్‌ఎన్‌ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు-ందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు

మిగతా 2లో


## పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష కావాలనే మిథున్‌పై కేసు

**ఎమ్మెల్యే బాలక్రిష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం**
**జైలులో మిథున్‌రెడ్డికి పరామర్శ..**
**టీడీపీ మూల్యం చెల్లించుకోక తప్పదు..**
**గుడివాడ అమర్నాథ్**



**రాజమండ్రి,సెప్టెంబర్ 27:** కక్ష పూరితంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖత్‌లో మాజీ మంత్రి అమర్నాథ్, విజయనగరం జడ్పీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు.. ఆ తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ **నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కక్ష పూరితంగా ఇబ్బంది**

మిగతా 2లో






## శాసన మండలిలో

# కాఫీ రగడ

### నాసిరకం కాఫీ ఇస్తున్నారన్న చైర్మె
### గొడవకు దిగిన వైకాపా సభ్యులు

**అమరావతి,సెప్టెంబర్ 27 :** ఏపీ శాసనమండలి సమావేశాల్లో కాఫీ విషయంలో రగడ చోటు చేసుకుంది. మండలిలో ఇచ్చే కాఫీకి, అసెంబ్లీలో ఇచ్చే కాఫీకి తేడా ఉంటోందని మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభలో, మండలిలో ఒకే రకమైన కాఫీ, భోజనాలు లేవంటూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఎక్కడా లేదని వివరణ ఇచ్చారు.ఎక్కడైనా చిన్న పొరపాట్లు జరిగితే పునరావృతం కాకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ విషయంపై సభలో చర్చ జరపాలంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పట్టుబడుతూ సభను స్తంభింపచేశారు. సభలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. ఇదిలా ఉండగా... శనివారం ఉదయం శాసన మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగా ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే వైసీపీ సభ్యుల ఆందోళనతో ప్రశ్నోత్తరాలకు అంతరాయం ఏర్పడింది. ఛైర్మన్‌కు గౌరవం ఇవ్వాలంటూ వైసీపీ ఆందోళనకు దిగింది. ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యులు నల్ల కండువాలతో సభకు వచ్చారు . ఈ విషయంలో కల్పించుకున్న మంత్రి పయ్యావుల.. బ్రేక్ సమయంలో ఛైర్మన్ చాంబర్‌లో చర్చిద్దామని అన్నారు. అయితే ముందు చర్చలు జరిపిన తర్వాతే సభ జరుపుదామని విపక్షనేత బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. ఈ క్రమంలో కాసేపు సభలో రగడ చోటు చేసుకుంది.

# బీఎస్ఎన్ఎల్ శక్తివంతమైన వ్యవస్థ

(మొదటి పేజి (తరువాయి)




అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ– కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధాన మంత్రి దూరదృష్టి విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతు న్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ –టె–క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటు–ందన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.

# మూసీ ప్రవాహం ఉధృతం

(మొదటి పేజి (తరువాయి)


అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ూత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు–కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో




ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు– చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.

# కన్నుల పండువలా శ్రీవారి కల్పవృక్ష వాహన సేవ

## స్వామివారికి డ్రైఫ్రూట్లు, రోజా మాలలతో అలంకారం







**తిరుమల,సెప్టెంబర్ 27 :** శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు–, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పాల్గొన్నారు.

### గరుడ సేవకు శ్రీవిల్లి పుత్తూరు మాలలు
### మాడవీధులగుండా ఊరేగింపుగా చేరిక

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.ఆండాళ్ మాల – మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్ప–కైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్కరై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ– ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే మిథున్‌పై కేసు

(మొదటి పేజి (తరువాయి)

పెడుతున్నారని విమర్శించారు. కక్ష పూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు. నేరస్తులను బయట విడిచిపెట్టి వారి చెప్పిన పేర్లతో సంబంధం లేని వ్యక్తులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. అక్కడ అడ్డా అన్నారు.. ఇక్కడ లిక్కర్ అన్నారు.. ఎందులోనూ అభియోగాలు నిరూపించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు అమర్నాథ్.. మరోవైపు, హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై మండిపడ్డారు.. బాలకృష్ణ వ్యాఖ్యలపై చెలరేగిన దుమారాన్ని డైవర్ట్ చేయడానికి మరొక వైసీపీ నాయకుడు ఎవరో ఒకరిని అరెస్ట్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నాయని దుయ్యబట్టారు.. ఎంపీ మిథున్ రెడ్డికి.. ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. మిథున్ రెడ్డి జైల్లో ధైర్యంగా ఉన్నారని, ఇటు–వంటి కుట్రలు, అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందామని చెప్తున్నారని అమర్నాథ్ అన్నారు. మిథున్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు.

# నేడే ఆసియాకప్ ఫైనల్

## తలపడనున్న భారత్ - పాక్



**తెలుగోడు... ప్రతినిధి**

ఆసియా కప్ చివరి దశకు చేరుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నేడు జరగనుంది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లు బాగా ఆడితేనే పాకిస్థాన్ పై జరిగే ఆసియా కప్ ఫైనల్ లో భారత్ గెలుస్తుందని చెబుతారు. ఆసియా కప్ 2025 సిరీస్ చివరి దశకు చేరుకుంది. సెప్టెంబర్ 9న ప్రారంభమైన ఆసియా కప్ నేటితో ముగుస్తుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ జట్టును రెండుసార్లు టీమ్‌ఇండియా మట్టికరిపించింది. బంగ్లాదేశ్, శ్రీలంక టీమ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ నేటి రాత్రి 8 గంటలకు ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ రెండుసార్లు తలపడ్డాయి. రెండు సార్లు, భారతదేశం రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసి ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా గెలిచింది. ఈ విషయంలో భారతదేశం వరుసగా మూడవ ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ చాలా సాధారణ ప్రదర్శన కనబరిచినప్పటికీ, %u%20 మ్యాచ్‌లలో ఏదైనా జరగవచ్చు కాబట్టి ఫైనల్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయంలో భారత జట్టు గతంలో ఆడిన రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఇది అంత సులభం కాదని చాలా మంది అంటున్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా గాయపడినట్లు వార్తలు వస్తున్నందున , ఎవరు ఆడతారనేది పెద్ద ప్రశ్న. అలాంటప్పుడు, రేపటి ఫైనల్‌లో భారత జట్టు విజయానికి ఈ ముగ్గురు ఆటగాళ్ళు కీలకం అవుతారు. ఆ ముగ్గురు బాగా ఆడకపోతే, భారతదేశం ఓడిపోయే అవకాశాలు పెరుగుతాయి. ఓపెనింగ్ పొజిషన్‌లో ఆడుతున్న సంజూ శామ్‌సన్, ఈ సిరీస్‌లో నంబర్ 5 ఆటగాడిగా కొత్త స్థానంలో ఆడనున్నాడు. శ్రీలంకతో జరిగిన గత మ్యాచ్‌లో తన సాధారణ దూకుడు ఆటను ఆడిన తర్వాత అతని ఆత్మవిశ్వాసం పెరిగింది. భారత జట్టు మిడిల్ ఆర్డర్ పరుగులు చేస్తేనే పాకిస్థాన్‌పై పెద్ద స్కోరు సాధించగలదు. ఛేజింగ్‌తో పాటు, పాకిస్థాన్‌ను నియంత్రించగల లక్ష్యాన్ని నిర్దేశించడం మిడిల్ ఆర్డర్ డ్యూటీ కూడా. కాబట్టి, రేపటి మ్యాచ్‌లో సంజు సామ్సన్ పెద్ద పరుగులు సాధించాల్సి ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ గత కొన్ని సిరీస్‌లలో స్థిరంగా ఆటను కనబరచడం లేదు. సమస్య ఏమిటంటే అతను తనకు సాధారణంగా ఉండే షాట్లను కొట్టలేకపోయాడు. అసాధారణ ఆటగాడిగా పేరుగాంచిన సూర్యకుమార్ ప్రస్తుతానికి ఆ షాట్లను కొట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లు చూడటం కష్టం. టాప్ ఆర్డర్‌లో అభిషేక్, శుభ్‌మాన్ విఫలమైతే పరుగులు సాధించాల్సి వస్తుంది. సూర్యకుమార్ కూడా నిరంతరం విఫలమైతే, అది పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడతాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ ఆడటం సందేహాస్పదంగా ఉంది. భారత జట్టు ఆల్ రౌండర్‌ను వదులుకుంటేనే అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చవచ్చు. అర్ష్‌దీప్ లేకుండా బుమ్రా మాత్రమే ఆడుతున్నట్లయితే, పవర్‌ప్లేలో బుమ్రా 3 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంది. హార్దిక్ 1, అక్షర్ 1, బుమ్రా 3, వరుణ్ 1 కలయికతో భారత జట్టు పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తోంది. ఇందులో హార్దిక్ 2 ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అదే సమయంలో, వారు శ్రీలంక మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయని వరుణ్ చక్రవర్తిని పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తారు. రేపు పవర్‌ప్లేలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్ చేసినా చేయకపోయినా, అతను నిలకడగా పరుగులు ఇచ్చి 2–3 మిడిల్ ఆర్డర్ వికెట్లు తీస్తే, భారత జట్టు గెలవడం ఖాయం.

# కొడంగల్ నుంచే జైత్రయాత్ర

## బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ–చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు–కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు–న్నారని మాజీ మంత్రి కేటీ–ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷–లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు– తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## ఓబులాపురం మైనింగ్‌లో

# చీకటి దందాపై నిగ్గు తేల్చాలి

**లక్ష మెట్రిక్ టన్నుల**
**మైనింగ్ అక్రమ తరలింపు..**
**దోచిన ఖనిజం విలువ**
**రూ. 30 కోట్ల పైనే..**
**చీకటి దందాల నిగ్గు తేల్చాలి..**
**దొంగలను అరెస్టు చేయాలి..**
**శాసనసభలో ప్రభుత్వ విప్**
**ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు..**




అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు

**డి హిరేహాల్/రాయదుర్గం సెప్టెంబర్ 27:** వివాదాలకు కేంద్ర బిందువైన ఓబుళాపురం మైనింగ్ ప్రాంతంలో సిబిఐ అధికారుల బృందం సీజ్ చేసిన మైనింగ్ డంపులో అక్రమంగా తరలించి కోట్లాది రూపాయలు అక్రమంగా దోచుకున్న దొంగలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశంలో శనివారం ఉదయం మొదటి సెషన్‌లో రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో జరిగిన అక్రమ మైనింగ్ తరలింపుపై మాట్లాడారు. ఓఎంసీ యజమాన్యం అనుమతులకు మించి పెద్ద ఎత్తున మైనింగ్ తవ్వకోవడంతో2009 సంవత్సర ప్రాంతంలో సిబిఐ అధికారులు తనిఖీ చేసి అక్కడ నిలువ చేసిన ఖనిజాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారని కాలువ శ్రీనివాసులు శాసనసభ లో స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు.2019 -2024 సంవత్సర మధ్యలో అప్పటి వైకాపా ప్రభుత్వంలో ప్రధాన నాయకుడు తన అనుచరులతో సిబిఐ సీజ్ చేసిన మైనింగ్ డంపులో 30 కోట్ల రూపాయలు విలువచేసే మైనింగును అక్రమంగా ఒక లక్ష మెట్రిక్ టన్నులు మైనింగ్ ను దోచేశారని శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు శాసనసభలో తెలిపారు. ఈ అక్రమ తరలింపు విషయమై ఆనాడే వైకాపా ప్రభుత్వంలో ఫిర్యాదు చేసిన ఎలాంటి విచారణ చేపట్టలేదని కాలువ శ్రీనివాసులు ఆరోపించారు. మైనింగ్ దోచుకున్న దొంగలు వైకాపా నాయకులు కాబట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాల్వ శ్రీనివాసులు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో సిబిఐ సీజ్ చేసిన మైనింగ్ ను పెద్ద ఎత్తున మైనింగ్ అక్రమంగా తరలించారని కొందరు అక్రమార్కులు కూటమి ప్రభుత్వానికి అవినీతి మచ్చ అంటించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన మంటి పడ్డారు. ఓఎంసీలో అక్రమంగా మైనింగ్ తరలించారని ఒక ప్రధాన నాయకుడు తన అనుచరులతో సోషల్ మీడియాలో విష ప్రచారం చేశారని కాలువ మండిపడ్డారు. ఓఎంసీలో సిబిఐ సీజ్ చేసిన మైనింగ్ ను ఎవరు దోచారో అలాగే సిబిఐ అధికారులు సీజ్ చేసిన యంత్రాలను గ్యాస్ కట్టర్ ద్వారా కట్ చేసిన యంత్ర పరికరాలు దోచుకున్న దొంగలపై ఇదివరకే పోలీసుల అరెస్టు చేసిన వివరాలు తన దగ్గర తగిన ఆధారాలు కొంతవరకు ఉన్నాయని వీటిని ఆధారంగా తోపాటు అధికారులు ఓఎంసీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తెలియజేశారు. నా యొక్క విజ్ఞప్తిని సంబంధిత మంత్రి గారు సానుకూలంగా స్పందించి ఓబులాపురం మైనింగ్ లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో వాసవీ మాత

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27:** మండల కేంద్రమైన బెళుగుప్పలో వెలసిన శ్రీ వాసవీ మాత ( శ్రీ కన్యకా పరమేశ్వరి) అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శ్రీ వాసవి మాత అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో అలంకరించి, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవీ మాత










# బాలకృష్ణకు మతిభ్రమించింది

**మండల వైసీపీ కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి..**

**నల్లమాడ, సెప్టెంబర్ 27:**
బాలకృష్ణ మానసిక పరిస్థితి బాగాలేదని, ఆయనకు మతిభ్రమించిందని నల్లమాడ మండల వైసీపీ కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని సైకో అనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. బెల్లంకొండ సురేష్ కాల్పుల కేసులో బాలకృష్ణ తనకు మెంటల్ ఉందని ధ్రువీకరణ పత్రం తెచ్చుకున్న విషయం మర్చిపోయారేమో అన్నారు. ఆరోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దయ తలిచి మీరు జైలుకు వెళ్లకుండా సహాయపడిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. నటసార్వభౌముడు తెలుగు ప్రజల ఆత్మగౌరవం పేరుతో తెలుగుదేశం పార్టీ పెట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ కడుపున పుట్టిన నువ్వు సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడడం సబబు కాదని హెచ్చరించారు. ఇదేవిధంగా తమ నాయకుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఎవరైనా సరే అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులకు భయపడకుండా తాము తిరుగుబాటు చేస్తామని తెలిపారు.. తమ నాయకుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశించి ఉంటే ఇప్పటికే వైసీపీ నాయకుల తిరుగుబాటు ప్రారంభమైయుండేదని, మెంటల్ ఉన్న బాలకృష్ణ విజ్ఞతకే తాము వదిలేస్తున్నామని ఆయన అన్నారు. మరోసారి ఇలాగే మాట్లాడితే తీవ్ర పరిణామాలు చవిచూడాల్సి ఉంటుందని మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు.





సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

# ఆరోగ్యకరమైన జీవితానికి పౌష్టికాహారం తీసుకోవాలి

**సిడిపిఓ సరస్వతి..**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 27:**
నేటి సమాజంలో ప్రతి ఒక్కరు రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, రోగాల బారిన పడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ సరస్వతి సూచించారు. శనివారం పోషన్ మా కార్యక్రమం మండలంలోని కోడేకండ్ల గ్రామంలో నిర్వహించారు. సూపర్వైజర్ చంద్రమ్మ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ పోషన్ మాకు సంబందించి ఆయిల్, ఉప్పు, చక్కెర తక్కువగా వాడాలని, చిరుతిండ్లు, జంక్ ఫుడ్ తగ్గించినట్లయితే ఆరోగ్యం మెరుగుపడి వ్యాధులు దరిచేరవన్నారు. అదేవిధంగా బిపి, షుగర్, ఒబెసిటీ బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ ఉమాదేవి, పారా మెడికల్ జ్యోతి, హబ్ అంగన్వాడి జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మిదేవి, అంగన్వాడి వర్కర్లు, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న

# బాలకృష్ణను విమర్శించే స్థాయి నరసింహారెడ్డిదా..

**తిప్పికొట్టిన మండల టిడిపి నాయకులు..**

**రొళ్ల, సెప్టెంబర్ 27 :**
సినీహీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను విమర్శించే స్థాయి మండల కన్వీనర్ నరసింహారెడ్డికి లేదని సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ శనివారం విమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ పై నరసింహ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.బాలకృష్ణ గురించి మాట్లాడే నైతిక హక్కునీకు లేదని,నీ స్థాయి మరిచి ఇష్టాను సారంగా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ నందమూరి బాలకృష్ణ అభిమానులు నీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని,పదవి కాపాడుకోవడం కోసం టిడిపి నాయకుల పై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.పెద్ద వారి పై మాట్లాడితే పెద్దవాడు అవుతానని భ్రమ పడతానని పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామన్నారు ఇప్పటికైనా విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# 5న సబ్సిడీ పప్పుశెనగ పంపిణీ

**వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా..**

**యాడికి, సెప్టెంబర్ 27 :**
ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తు కోవడానికి, సబ్సిడీ పప్పు శనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని అక్టోబర్ 5వ తేదీ లోగా, లేదా రెండు మూడు రోజులు అటు ఇటు వ్యవధిలో పంపిణీ జరుగుతుందని వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. విత్తనాల కోసం రైతులు అక్టోబర్ 1 నుంచి ఆయా రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసు కోవాలన్నారు. విత్తనం సిద్ధంగా ఉంచామన్నారు. రెండు మూడు రోజుల్లో అధికారులు తెలియచేస్తారని తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అమరాపురం, సెప్టెంబర్ 27:**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈ. కృష్ణమూర్తి , సింగిల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు కే నరసింహమూర్తి మండల్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం. ఎన్ నాగరాజు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి దాదా పీర్ మాట్లాడుతూ మడకశిర శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెస్ రాజు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణంలో ప్రభుత్వం నూతన చౌక ధాన్యపు లబ్ధదారులకు కొత్త కొత్త డిజిటలైజేషన్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఒక దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టిందని సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా విజయవంతం కావడంతో మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఒక దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు డిజిటలైజేషన్ రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తోపాటు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చొరవతో మడకశిర నియోజకవర్గం లోని చెరువులకు కృష్ణమ్మ జలాలు తీసుకొని వచ్చి మడకశిర ప్రాంతానికి జలాలు పరవళ్ళు తక్కుతుండడంతో నియోజకవర్గం సస్యశ్యామలం కావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం పట్ల ప్రజలు పసుపుదళం రైతులు ప్రజలు ఆనందోత్సవాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జలాలు మడకశిర ఆగలి ప్రాంతానికి తీసుకొని వస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు కి మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పేస్వామికి అమరాపురం మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిక కమిటీ సభ్యుడు మంజునాథ్ డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి కో క్లస్టర్ ఇంచార్జ్ చెన్నప్ప మాజీ మండల్ టిడిపి అధికార ప్రతినిధి మారుతి ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ మాజీ సర్పంచ్ శకనప్ప, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు..



రేషన్ కార్డ్ లబ్ధిదారులను గుర్తిస్తున్న అధికారి



స్మార్ట్ బియ్యం కార్డులు అందుకున్న లబ్ధిదారులు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

**అమరాపురం, సెప్టెంబర్ 27:**
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రామైక్య సంఘం సభ్యులు ఆనిమి లెటర్లు, ఐకెపి సిబ్బంది మహిళ సంఘాలు ఆర్థిక అభివృద్ధికి కృషి కావాలని ఏ.పీ.ఎం. ముత్యాలప్ప పేర్కొన్నారు. మండల పరిధిలో దేవగానపల్లి గ్రామంలో రాఘవేంద్ర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో యాక్సిల్, ఫుడ్ ప్లాన్ భాగంగా మన డబ్బులు మన లెక్కలు అని కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మహిళా సంఘాల సభ్యుల కు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు.



మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

**తనకల్లు, సెప్టెంబర్ 27:**
మండల పరిధిలోని పరకువండ్లపల్లి గ్రామంలో "సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్"పై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ కెఎన్ నరసయ్య తెదేపా కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగ్గిన జిఎస్టీ ధరలు మహిళా సాధికారతకు బాటలు రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జిఎస్టీ 0 శాతం లేదా 5 శాతం వరకు దేశవ్యాప్తంగా 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితం లేదా 5శాతం లేదా 18శాతం జిఎస్టీ పరిధిలోనే ఉన్నాయన్నారు. జిఎస్టీ బెటర్ , సింపుల్ జిఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్క నెలలో మీరు ఎంత ఆదా చేస్తున్నారో క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని పీడీ నర్సయ్య సంఘ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఎలెహెచ్ రామ్మోహన్ ,ఏసీ రవీంద్ర ,ఏపీఎం జయంతి ,సిసి లు సంఘ సభ్యులు హాజరయ్యారు.

# పరిశుభ్రత పనుల పర్యవేక్షణ

**ఎంపీడీవో జి.శ్రీనివాసులు..**

**నల్లమాడ, సెప్టెంబర్ 27:**
నల్లమాడలో శనివారం ఎంపీడీవో జి.శ్రీనివాసులు పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు.



సచివాలయ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో జి.శ్రీనివాసులు





చెత్త సేకరణ పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో జి.శ్రీనివాసులు

నల్లమాడ పంచాయతీకి సంబంధించిన గ్రీన్ అంబాసిడర్ లు చేపట్టిన పరిశుభ్రత పనులను వీక్షించి పొడి చెత్త, తడి చెత్త వేరువేరుగా వాహనాల్లో నింపుకోవాలని సూచించారు. సచివాలయ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు చెత్తాచెదారాలను శుభ్రం చేయాలన్నారు. అనంతరం నల్లమాడ సచివాలయం 1,2,3 కార్యాలయాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ, సచివాలయ పరిధిలో ప్రజలకు అందజేయాల్సిన సేవలు, పలు అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పనితీరు కనబరిచి ప్రజలకు సంతృప్తి పరచాలని ఆయన అధికారులను సూచించారు.

# వీరభద్ర స్వామికి నవరాత్రుల ప్రత్యేక పూజలు

**అగళి, సెప్టెంబర్ 27:**
మండలపరిధిలోని మధూడి గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఐదవరోజు శనివారం వీరభద్రస్వామికి వేకువజామునే అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం హాజరైన భక్తులకు ఆలయకమిటీవారు తీర్థప్రసాదాలు అందజేసారు. ఇక్కడ అనాధికాలంగా ప్రతిఏటా దసరా నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.స్వామి వారిని 10 రోజులపాటు వివిధ అలంకరణలో దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు.




ప్రత్యేక అలంకరణలో వీరభద్ర స్వామి

# శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**3 నుంచి 5 వరకు వైభవంగా వేడుకలు..**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 27:**
మండలంలోని గంటాపురం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అక్టోబర్ 3, శుక్రవారం నుంచి వైభవంగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాలను గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక శోభ ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రతిష్ఠా మహోత్సవం మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనుంది. అక్టోబర్ 3, మొదటి రోజున శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠా హోమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఈ రోజున పంచాంగ శ్రవణం, పుణ్యహవచనం, ముఖద్వార స్థాపన, ధ్వజకుంభ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం వేళల్లో అగ్ని ప్రతిష్ఠ దీక్ష హోమం, జలాధివాసము, జపపారాయణములు,మూలమంత్ర జపము, మహా మంగళ నీరాజనం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, వేదస్వస్తి కార్యక్రమాలు ఉంటాయి.అక్టోబర్ 4, శనివారం రెండవ రోజున ఉదయం ప్రాతం కాల పూజ శ్రీ గణపతి నవగ్రహ సహిత, మూల మంత్రంహోమములు, శ్రీ సుందరకాండ పారాయణ ప్రతిష్ఠ, మహామంగళ నీరాజనం,ధాన్యాదివాసము వంటి కీలకమైన వైదిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం మూల విగ్రహ గ్రామోత్సవం, శిఖర కళాస్థాపన వ్యాస దేనాదివాసములు, గణపతి నమస్కారం, నవగ్రహ హోమంతో పాటు సుందరకాండ పారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అక్టోబర్ 5, ఆదివారం మూడవ రోజున, ముగింపు రోజున ఉదయం సూర్యోదయమునకు సుమారు 05:00 గంటలకు శుభముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి వారి నూతన విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠిస్తారు. అనంతరం మహాకుంభాభిషేకం, భక్తులకు తీర్థప్రసాదాల వితరణ ఉంటుంది. పగలు జరిగే శాంతి కళ్యాణంతో మూడు రోజుల ఉత్సవం పూర్తవుతుంది.గ్రామస్థులంతా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. మూడు రోజుల పాటు భక్తులందరికి అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.



నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయం

# అన్నపూర్ణేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చిన జగన్మాత

**బత్తలపల్లి, సెప్టెంబర్ 27:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో జగన్మాత శీ అన్నపూర్ణేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.బత్తలపల్లిలో ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన కొలువుదీరిన దుర్గామాత ఆరవరోజైనా శనివారం అన్నపూర్ణేశ్వరి అలంకరణలో భక్తులకు దుర్గామాత దర్శనమిచ్చారు. వేద పండితులు మంజునాథశర్మ అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బత్తలపల్లి శివాలయంలోని జగన్మాత ను లలిత త్రిపుర సుందరి అలంకరణ తో దర్శన భాగ్యం కలిగించిన అర్చకులు కేశవ స్వామి. ఉదయం సాయంకాలం వేళల్లో ప్రత్యేక పూజలు అనంతరం మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.దసరా ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా అమ్మవారి దేవాలయాలు విద్యుత్ దీపాలతో వెలుగొందుతున్నాయి. అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దసరా మహోత్సవంలో భాగంగా ఆరవరోజున అమ్మ వారు అన్నపూర్ణేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడంతో భారీగా భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు జక్కంపూడి వెంకటేశ్వ రచౌదరి, జక్కంపూడి నాగభూషణ, ముల్లగూరు అయ్యప్ప,జొన్నగడ్డల రంగానాయుడు,ముల్లగూరు గోపాల్,జాంపుల భాస్కర్,చల్లా ఓబులనాయుడు,జాస్తి చిట్టి, ముత్తులూరు వినయ్, ముళ్లగూరు సతీష్,లక్ష్మా నాయుడు,ఈసీ చిట్టి, జాంపుల అజయ్,మంజుల రాధాకృష్ణ, ఐచర్ శ్రీనివాసులు, పల్లపోతుల,శ్రీరాములు,కొమ్మినేని వెంకటేశులు,తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణేశ్వరి అలంకరణలో అమ్మవారు



అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**కూటమి నాయకులు , అధికారులు ..**

**రొళ్ల, సెప్టెంబర్ 27 :**
మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీలోని కల్లుమర్రి ,ఎల్లోటి గ్రామంలో మడకశిర శాసనసభ్యుల ఎం స్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాలమేరకు కూటమి నాయకులు అధికారుల ఆధ్వర్యంలో శనివారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసారు.ఈ సందర్బంగా నాయకులు అధికారులు మాట్లాడుతూ" ఆంధ్రప్రదేశ్ లోని స్మార్ట్ రేషన్ కార్డుల ప్రజలకు ఇవ్వడం వల్లన అనేక ప్రయోజనాలు, పారదర్శకత పెరుగుతాయన్నారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ సరుకులు పొందవచ్చుని, అవినీతికి తావులేకుండా, డిజిటల్ ట్రాకింగ్ ఉంటుందని అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లభిస్తాయన్నారు. అలాగే సచివాలయాల ద్వారా కార్డుల మార్పులు, దిద్దుబాట్లు చేసుకోవచ్చు" అని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు డీలర్ నాగభూషణం, మధుసూదన్ నరసింహప్ప కల్లుమర్రి పంచాయతీ అధ్యక్షులు కదిరి నరసింహామూర్తి తెలుగుదేశం నాయకులు నారాయణ గౌడ్,బజ్జి, మల్లేశప్ప, అగ్రంపల్లి మారుతీరెడ్డి కేపీ నరసన్న రామలింగ పెద్ద మూర్తి, గోవిందప్ప, వెంకటేష్, సోము మోహన్ రంగనాథ్ నారాయణప్ప మల్లికార్జున శివప్ప రామాంజినేయులు మూర్తి మారుతీ పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కన్వీనర్ నాగరాజు



లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు





స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం. కంబదహాల్‌లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత మునెప్ప. బసలదొడ్డిలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున

# రేషన్ సరఫరాలో సంస్కరణలో భాగమే స్మార్ట్‌కార్డుల పంపిణీ

### రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 27 :**
రేషన్ సరఫరాలో ముఖ్యమంత్రి చంద్రబాబు సంస్కరణలో భాగమే కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం - 2లో తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్మార్ట్ కార్డుల పంపిణీ ద్వారా కృషి చేస్తున్నారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల 26 నుంచి నెలాఖరి వరకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. కార్డుదారులందరూ స్మార్ట్ కార్డులను పొంది కూటమి ప్రభుత్వం అందజేసే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**స్మార్ట్ కార్డులను ఉచితంగా పంపిణీ చేయాలి..**
పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో సచివాలయ ఉద్యోగులతో కలిసి రేషన్ డీలర్లు స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆదేశించారు. స్మార్ట్ కార్డుల పంపిణీలో ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా కార్డుదారులకు పంపిణీ చేయాలని సూచించారు. ఎక్కడైనా లబ్ధిదారుల నుంచి రుసుము వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గ్రామాల్లో జోరుగా స్మార్ట్ కార్డుల పంపిణీ..**
మండలంలోని బసలదొడ్డి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, కల్లుకుంటలో టీడీపీ మండల కార్యదర్శి సర్దార్ బాషా, మాజీ సర్పంచ్ సంజీవయ్య, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ యువనేత మురళీ, డీలర్ మల్దకల్, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు భీమ్ రాయుడు, తాయన్న, మేకడోణలో టీడీపీ నాయకులు రాఘవరెడ్డి, వడ్ల ఖాజా, గౌస్ మోద్దీన్ పటేల్, పెద్దకడబూరులోని సచివాలయం - 1 లో రేషన్ డీలర్లు పెద్ద హనుమంతు, మల్లి కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు, రేషన్ డీలర్లు కోడిగుడ్ల దేవప్ప, గుమ్మల ఆశన్న, బొగ్గుల ఇమ్మానుయేలు, మంచోది ఆదాం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి





కల్లుకుంటలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం. మేకడోణలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. పెద్దకడబూరు సచివాలయం - 1లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లు

## వైసీపీ బలోపేతానికి సైనికుల్లా పనిచేస్తాం

### వైసీపీ ఎస్సీ సెల్ నేతలు ..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 27 :**
వైసీపీ బలోపేతానికి సైనికుల్లా పని చేస్తామని వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు రామాంజనేయులు, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప స్పష్టం చేశారు. శనివారం కర్నూలులో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వైసీపీ ఎస్సీ సెల్ జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడబూరు మండల వైసీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలోను, మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీకి పూర్వ వైభవం తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. గ్రామీణ ప్రజలు గత జగన్ పాలనను గుర్తు చేసుకుంటూ పశ్చాత్తాపం పడుతున్నారని పేర్కొన్నారు. ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతామన్నారు. అమలు కాని హామీలతో మరోసారి చంద్రబాబు ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొరవ సుందరం, స సుక్క కుమార్, ప్రసాద్, కుదే సుధాకర్, లోకయ్య, సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు

## కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి , సెప్టెంబర్ 27 :**
కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు.


# భారీ వర్షాలకు నిండుకుండలా మారిన రాయల చెరువు

### చిన్నారులను చెరువు వద్దకు పంపొద్దు ఇరిగేషన్ శాఖ డీఈ ఎండీ నారాయణ ..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 27 :**
పెద్దకడబూరు మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చిన్నతుంబళం గ్రామ శివారుల్లో ఉన్న రాయల చెరువు నిండికుండాలా మారింది. దీంతో శనివారం సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణతో కలిసి ఇరిగేషన్ శాఖ డీఈ ఎండీ నారాయణ, జేఈ సంజీవ్ కుమార్ చిన్నతుంబళం రాయల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాయల చెరువు ఎగువ భాగంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు చెరువులోకి వచ్చి చేయడంతో నిండికుండాలా మారి కడగమ్మ్మ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోందన్నారు. దీంతో మాధవరం ప్రధాన రహదారి నుంచి చిన్నతుంబళం గ్రామంలోకి వచ్చే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు తమ చిన్న పిల్లలు రాయల చెరువు వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే రాయల చెరువుపై గస్తీకి ఉన్న కాపలాదారులు ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇరిగేషన్ సిబ్బంది సైతం రాయల చెరువుపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అంతకు ముందు ఎల్లెల్సీ కాలువ వద్ద చిన్నతుంబళం రాయల చెరువుకు ప్రవహించే నీటిని ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్లు ఓబులేష్, ఖాజా, లస్కర్లు గులాం బాషా, అంజినయ్యలతో కలిసి ఇరిగేషన్ డీఈ ఎండీ నారాయణ, జేఈ సంజీవ్ కుమార్ పరిశీలించి ఎల్లెల్సీ వెంబడి గండ్లు పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది, చిన్నతుంబళం గ్రామస్తులు పాల్గొన్నారు.



భారీ వర్షాలకు నిండికుండాలా మారిన చిన్నతుంబళం రాయల చెరువు




రాయల చెరువు కడగమ్మ్మ వద్ద ప్రవహిస్తున్న ఉధృతి చూపిస్తున్న సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ. రహదారులపై ప్రవహిస్తున్న వరద నీరు




రాయల చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు. ఎల్లెల్సీ వద్ద రాయల చెరువులోకి ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రాకపోకలకు అంతరాయం.. గ్రామాలు సందర్శన.. టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 27 :**
భారీ వర్షాలకు పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లో ఉన్న రాయల చెరువు నిండికుండాలా మారి కడగమ్మ్మ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో దిగువ గ్రామాలైన నాగలాపురం, సింగరాయనహళ్లి గ్రామాల రహదారిపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి శనివారం నాగలాపురం, సింగరాయనహళ్లి గ్రామాలను పెద్దకడబూరు, మంత్రాలయం టీడీపీ మండలాల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, గోపాల్ రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి

# నీట మునిగిన పత్తి పంట సంరక్షణకు చర్యలు

### ఏవో సుచరిత..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 27 :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంట నీట మునిగిన రైతులు దాని సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దకడబూరు మండల వ్యవసాయ అధికారిణి సుచరిత సూచించారు. శనివారం స్తానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాలు కురవడంతో పత్తి పొలాల్లో నీరు నిలిచిపోవడం వలన పంటకు నష్టం కలుగుతుందన్నారు. ప్రత్యేకంగా పత్తి మొదటి దశలో నీరు నిల్వ ఉండడం చాలా ప్రమాదకరమని తెలిపారు. పొలంలో నీరు తొలగించడం, పొలంలో నిల్వ నీరు త్వరగా బయటకు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. మొక్కల వేర్ల దగ్గర నీరు ఎక్కువ నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఆకులు వాలిపోవడం, మొక్కలు వాడిపోవడం కనిపించినా, తెగులు సోకిన మొక్కలకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (25గ్రా) ం యూరియా (200గ్రా) 10 లీటర్ల నీటిలో కలిపి వెంటనే (48 గంటల్లో) వేర్ల దగ్గర డ్రెంచింగ్ చేయాలన్నారు. మొక్కల పెరుగుదలకు, వేర్ల బలానికి, వ్యాధి నిరోధకతకు సాలిసిలిక్ యాసిడ్ ను వాడితే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డ్రోన్ ద్వారా 6.9 గ్రా సాలిసిలిక్ యాసిడ్ ను 300 ఎంఎల్ స్పిరిట్లో కరిగించి 20 లీటర్ల నీటిలో కలిపి 1 ఎకరాకు 5 రోజుల తర్వాత స్ప్రే చేయాలని సూచించారు. 3 రోజుల తర్వాత కేఎన్ఓ (13:0:45) - 400 గ్రాముల నీటిలో కరిగించి స్ప్రే చేయాలని, నాప్సాక్ స్ప్రేయర్ ద్వారా అదే మోతాదును 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. నీరు నిల్వ కారణంగా మొక్కలు పోషకాలు పీల్చుకోలేక ఆకులు ఎర్రబడతాయి, పసుపు రంగు వస్తుందని, దానికి 1% యూరియా లేదా డీఏపీ లేదా 19:19:19 (0.5-1 శాతం) ఫోలియర్ స్ప్రే 15 రోజులకు ఒకసారి చేయాలన్నారు. వర్షాల తర్వాత తేమ ఎక్కువగా ఉండటం వలన బాక్టీరియా, ఫంగస్ వ్యాధులు వస్తాయని తెలిపారు. నివారణకు కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ (30గ్రా) 25 - 30, ప్రొపికోనాజోల్ (10 ఎంఎల్ ), 5 50 శాతం డబ్ల్యూపీ (4), పిరాక్లోస్ట్రోబిన్ ం మేటిరామ్ (20గ్రా), 2 ఆజాక్సిస్ట్రోబిన్, డైఫెనోకోనాజోల్ (10ఎంఎల్ ), ఫ్లక్సాప్యాక్సాడ్ ం పిరాక్లోస్ట్రోబిన్ (6 ఎంఎల్ ) ఏదో ఒకదానని 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అవసరమైతే 15 రోజుల తర్వాత మళ్లీ స్ప్రే చేయాలని సూచించారు. వ్యవసాయ సలహాలు, సూచనల ఆధారంగా పత్తి పంటను భారీ వర్షాల నుంచి కాపాడుకోవచ్చునని తెలిపారు.



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి సుచరిత

## మీనాక్షి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకాంబ

**నందలూరు, సెప్టెంబర్ 27:**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వరోజు శనివారం మీనాక్షి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం నిర్వహించారు. ఉదయం ఉదయదారులుగా బెల్లంకొండ హరీష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్,ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సూపర్ జిఎస్టితో సూపర్ సేవింగ్స్‌కు పునాది

### సీఐ దస్తగిరి.. ఎంపీడీవో రాధాకృష్ణ వేణి..

**ముద్దనూరు, సెప్టెంబర్ 27 :**
కేంద్ర ప్రభుత్వం సవరించిన సూపర్ జీఎస్టీ, విధానంతో పేద మధ్యతరగతి ప్రజలఆర్థిక అభివృద్ధి పునాదికి అవకాశంగా కనిపిస్తుందని సీఐ దస్తగిరి, ఎంపీడీవో రాధాకృష్ణ వేణి పేర్కొన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం , జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో ఆయా సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్, మహిళా భద్రత, మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సులు సంయుక్త సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధాకృష్ణ వేణు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీఅమలు వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం,పేద,మధ్యతరగతివర్గాల వారికి పొదుపుగురించి,మహిళల సంరక్షణ గురించి తెలిపారు, సీఐ దస్తగిరి మాట్లాడుతూమహిళలు స్త్రీ శక్తి యాప్ ఉపయోగించడం,డ్రగ్స్ వాడకం వలన కలిగే నష్టాలు, అవగాహన కల్పించారు. అలాగే జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బాబుల రెడ్డి సూపర్ జీఎస్టీ లోఏ వస్తువులకు 0%,5% వర్తిస్తాయి అంశాల గురించి వివరించారు. అనంతరం అపర్ణా దేవి మాట్లాడుతూ ఈ సమావేశం తరువాత వివో ఏలు ,అధ్యక్షురాలు వెళ్ళి గ్రామసమాఖ్య సమావేశం నిర్వహించి ఎస్ హెచ్ జి సభ్యులందరికీ జీఎస్టీ, గురించి,మహిళల సంరక్షణ,డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసింహులు,ఎం ఎస్ ఇ సి. ఓబి సభ్యులు, సీసీలు లు వివో ఏ లు. ఎంఎస్ఏలు మండల సిబ్బంది, ఉపాధ్యాయులు,మహిళలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ దస్తగిరి


మాట్లాడుతున్న ఎంపీడీవో రాధాకృష్ణ వేణి


తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న హంగేరి ఓబుల రాజు, తదితరులు

## భూములను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

**రామకుప్పం, సెప్టెంబర్ 27:**
మండలంలోని బల్ల రెవెన్యూలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చిన భూములను ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబుల రాజు పేర్కొన్నారు. శనివారం దళితులకు ఇచ్చిన భూములను అసైన్డ్ సాగు భూములను పూర్తి హక్కులు కల్పించాలని తహసిల్దార్ కౌలేష్ వినతి పత్రం అందజేశారు. 2007లో అప్పటి తహసిల్దార్ భూహక్కు పత్రాలను అందించారు. అప్పటినుండి తమిళనాడుకు రాష్ట్రానికి చెందిన కొందరికి అందించి వారి పేర్లను ఆన్లైన్ లో ఉంచారు. అప్పటినుండి ఇప్పటివరకు భూములు ఇచ్చిన దళితులకు ఆన్లైన్ లో నమోదు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కాకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తహసిల్దార్ భూములను పరిశీలించి భూ హక్కుదారులకు ఆన్లైన్ లో నమోదు చేసి,పట్టా పాసు పుస్తకాలను అందించాలని కోరారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ కుముద. తవ్వా సురేష్

## అత్యాధునిక సదుపాయాలతో వైద్యం అందిస్తాం

### డాక్టర్ కుముద..

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 27:**
వేంపల్లి అవని స్పైన్ అండ్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు అత్యాధునిక సదుపాయాలతో వైద్యం అందిస్తామని హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ కుముద తెలిపారు. శనివారం స్థానిక టిబిరోడ్డులో వేంపల్లి అవని స్పైన్ అండ్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూమస్పేట నుండి ఇక్కడికి అత్యాధునిక సదుపాయాలతో వైద్యం అందించాలనే మార్చామని తెలిపారు. తమ వద్ద ఆర్థో, డెంటల్ ట్రీట్మెంట్ కు అవసరమైన అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో వున్నాయని తెలిపారు. ఎక్స్ రే, ల్యాబ్ ఇక్కడే వుండటం, ఇన్ పేషంట్, మైనర్ సర్జరీ కి అందుబాటులో వున్నాయని వివరించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మరో ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ శ్రీ లక్ష్మీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జేవివి పట్టణ కమిటీ నాయకులు, పట్టణానికి చెందిన పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టితో సూపర్ సేవింగ్స్

### సీఐ కృష్ణయ్య.. ఎంపీడీవో వెంగ ముని రెడ్డి .

**అట్లూరు సెప్టెంబర్ 27:**
కేంద్ర ప్రభుత్వం సవరించిన సూపర్ జీఎస్టీ, విధానంతో పేద మధ్యతరగతి ప్రజలఆర్థిక అభివృద్ధి పునాదికి అవకాశంగా కనిపిస్తుందని, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, ఎంపీడీవో వెంగ మునిరెడ్డి పేర్కొన్నారు. అట్లూరు మండలంలోని శ్రీ శక్తి భవన్‌లో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్, మహిళా భద్రత, మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సులు సంయుక్త సమావేశాలు నిర్వహించారు. ఎంపీడీవో వెంగముని రెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ అమలు వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం,పేద, మధ్యతరగతి వర్గాల వారికి పొదుపు గురించి,వ ఎహిళల సంరక్షణ గురించి తెలిపారు, సీఐ కృష్ణయ్య మాట్లాడుతూమహిళలు స్త్రీ శక్తి యాప్ ఉపయోగించడం,డ్రగ్స్ వాడకం వలన కలిగే నష్టాలు, అవగాహన కల్పించారు. అలాగే జీఎస్టీ సూపర్ జీఎస్టీ లోఏ వస్తువులకు 0%,5% వర్తిస్తాయి అంశాల గురించి వివరించారు.ఈ సమావేశం తరువాత వివో ఏలు ,అధ్యక్షురాలు వెళ్ళి! గ్రామసమాఖ్య సమావేశం నిర్వహించి ఎస్ హెచ్ జి సభ్యులందరికీ జీఎస్టీ, గురించి,మహిళల సంరక్షణ,డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేష్ బాబు, వెలుగు సిసి లు, వివో ఏ లు. ఎంఎస్ఏలు, మండల సిబ్బంది, అకౌంటెంట్ కృష్ణ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న వారు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ కృష్ణయ్య


రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామిను సత్కరిస్తున్న కూటమి నేతలు

## రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామికి సన్మానం

**రామకుప్పం, సెప్టెంబర్ 27:**
కూటమి ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. రామకుప్పం మండలానికి చెందిన మునస్వామి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. శనివారం కూటమి నేతలు ఆనిగానూరులో ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. టిడిపి పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీ స్థాపితం నుండి కార్యకర్తల కృషికి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, రామ్మూర్తి, జయప్రకాష్, జయశంకర్, మహేష్, కృష్ణారెడ్డి, బీరప్ప, సుభాష్, మహేంద్ర నాయుడు, గోపాల్ రెడ్డి,శంకరాచలం, కేశవులు ,లోకేష్, నవీన్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రొద్దుటూరులో యమహా షోరూం ప్రారంభం

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 27**
ప్రొద్దుటూరు పట్టణంలో సరికొత్త యమహా షోరూంను కొత్తపల్లె పంచాయతీ సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ రాజుపాలెం జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి శనివారం ప్రారంభించారు. షోరూమ్ లోని బైక్‌లను పరిశీలించి, విశిష్టత, ధరలను షోరూమ్ సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ మిత్రుడు పర్లపాడు వాసి నాగార్జున రెడ్డి ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ దినదినాభివృద్ధి చెందాలని, ఇటువంటి షోరూమ్ రావడం వలన ప్రొద్దుటూరు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. అనంతరం షోరూమ్ నిర్వాహకులు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పాత డీలర్ నుండి యమహా డీలర్ షిప్ తమకు వచ్చిందని, తాము దాదాపుగా 25 మందికి ఇక్కడ షోరూమ్ ద్వారా ఉపాధి కల్పించామన్నారు. కడప నగరంలో కూడా తామే షోరూమ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ, దసరా, దీపావళి ఆఫర్ల క్రింద 8 నుండి 20 వేల వరకు డిస్కౌంట్ సదుపాయం వుందని వివరించారు. ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ నిర్వహకుని తండ్రి సుబ్బారెడ్డి, జనరల్ మేనేజర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


యమహా షోరూం ప్రారంభిస్తున్న సర్పంచ్ కొమిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి

## వెంకటేశ్వర స్వామి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**రామకుప్పం, సెప్టెంబర్ 27:**
నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలో ఆరవ రోజు శనివారం వెంకటేశ్వర స్వామి అలంకారం, అనిగనూరులో గాజుల అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం అభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరించి దీపారాధన చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు ముక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.


విశేషా అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నేతలు

**బద్వేల్ , సెప్టెంబర్ 27:**
అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామానికి చెందిన కీర్తిశేషులు అరవ ఏసీ సుబ్బారెడ్డి మనమరాలు ఆరవ శివారెడ్డి, అరవ రమణారెడ్డి,లో సోదరుడు అరవ వెంకటసుబ్బారెడ్డి, స్నేహలత కుమార్తె నటాషా, సీతారామపురం సోడా అల్లూరు రెడ్డి, పద్మావతి ల కుమారుడు హరీష్ రెడ్డి నిక్షితార్థ వేడుక ఘనంగా జరిగింది. శనివారం బద్వేల్ పట్నం శివరామకృష్ణ నగర్ మార్కెట్ యార్డ్ సమీపంలో అరవ వెంకట సుబ్బారెడ్డి నివాసంలో శనివారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ శకుంతల, ట్రాన్స్కో డి ఈ శ్రీనివాసులు రెడ్డి, అట్లూరు మండలం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజవోలు సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆర్ వి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, మాధవరెడ్డి, మనోహర్ రెడ్డి, బద్వేల్ మండల రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి ( టీవీఎస్) అడ్వకేట్ చంద్రబాబు రెడ్డి, ముని రెడ్డి, మస్తాన్ రెడ్డి ఇతర ప్రముఖులు వారి వారి కుటుంబ సభ్యులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న వైకాపా నేతలు


నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న వైకాపా నేతలు

## కేంద్ర ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయం

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు

**రామకుప్పం, సెప్టెంబర్ 27:**
కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులకు పన్నుల భారాన్ని తగ్గించడం రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 22 నుంచి మధ్యతరగతి కుటుంబాలకు కొత్త రేట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే దుకాణాల్లో పాత రేట్లకే విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. కొన్ని వస్తువులపై పూర్తిగా పన్నులు తొలగించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,మంత్రి నిర్మల సీతారామన్ జిఎస్టి తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన ఘనత వారికే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ సంబరాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని ప్రకటించారు. ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కల్పించడానికి నాలుగ వారాలపాటు 25వేల చిన్న, పెద్ద సమావేశాలు ఏర్పాటు చేసేందుకు పూనుకున్నారు. ఇందులో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సంబరాలు చేసుకునేందుకు సిద్ధమైందన్నారు.



## తాగునీటి ప్లాంట్ పునః ప్రారంభం

**రామకుప్పం, సెప్టెంబర్ 27:**
మండలంలోని ఉన్సిగానిపల్లి పంచాయతీ అనగనూరు గ్రామంలో ఎన్టీఆర్ సుజల త్రాగునీటి ప్లాంటును కూటమి నేతలు పునః ప్రారంభించారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల త్రాగునీరు పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మునస్వామి, యూనిట్ ఇంచార్జ్ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ జయశంకర్, పంచాయతీ అధ్యక్షులు మల్లేష్, జిల్లా సాంస్కృతి విభాగం గిరిదాసు, సత్తి తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ సుజల ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నేతలు

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

### మండల కన్వీనర్ దేవగానపల్లి ఏపీఎం ముత్యాలప్ప ..

**అమరాపురం, సెప్టెంబర్ 27:**
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రామైక్య సంఘం సభ్యులు ఆనిమి లెటర్లు, ఐకెపి సిబ్బంది మహిళ సంఘాలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి ,ఏ.పీ.ఎం. ముత్యాలప్ప పేర్కొన్నారు. మండల పరిధిలో దేవగానపల్లి గ్రామంలో రాఘవేంద్ర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో యాక్షన్ మాన్యువల్ లైన్ వుడ్ ప్లాన్ భాగంగా మన డబ్బులు మన లెక్కలు అని కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మహిళా సంఘాల సభ్యుల కు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు.


దేవగానపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

### ఏపిఎం సురేష్..

**అగళి, సెప్టెంబర్ 27:**
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రామైక్య సంఘం లీడర్లు ఆనిమేటర్లు,ఐకెపి సిబ్బంది మహిళ సంఘాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని ఏ.పీ.ఎం. సురేష్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో త్రివేణి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల లీడర్లు శనివారం 20వ వార్షిక మహాసభను ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఏపిఎం సురేష్ మాట్లాడుతూ ఎక్సిల్ ప్లాన్ లో భాగంగా మన డబ్బులు మన లెక్కలు అని కార్యక్రమం పై అవగాహన కల్పించారు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మహిళా సంఘాల సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సురేష్, సీసీలు కదిరప్ప, ఓబుల్ రాజు, మల్లికార్జున, దేవరాజు, అకౌంటెంట్ పుట్టమ్మ, గ్రామైక్య సంఘాల లీడర్లు,వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మహాసభలో మాట్లాడుతున్న ఏపిఎం సురేష్

# ఓబులాపురం మైనింగ్ ప్రాంతం పరిశీలన

## ఇంచార్జ్ జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి ..

**డి హిరేహాళ్, సెప్టెంబర్ 27:**
ఓబులాపురం మైనింగ్ ప్రాంతాన్ని శనివారం ఇన్చార్జ్ జిల్లా అటవీ శాఖ అధికారి ప్రస్తుత సత్యసాయి జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి పరిశీలించారు. గత రెండు రోజుల క్రితం ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో సిబిఐ సీజ్ చేసిన మైనింగ్ డంపింగ్ లో అక్రమంగా మైనింగ్ తరలించాలని సోషల్ మీడియా తోపాటు పత్రికల్లో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో సత్యసాయి జిల్లా అటవీ శాఖ అధికారి ఓబులాపురం మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి చక్రపాణి విలేకరులతో మాట్లాడుతూ ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో నిల్వచేసిన ఖనిజాన్ని ఎత్తుకెళ్లారని సమాచారంతో విచారణ చేయడానికి ఇక్కడికి వచ్చానని ఆయన తెలిపారు. సిబిఐ సీజ్ చేసిన మైనింగ్ డబ్బులు అటవీ ప్రాంతంలో ఉన్నదా? లేక ప్రైవేటు వ్యక్తులు ప్రాంతంలో ఉన్నదా? పరిశీలించడానికి వచ్చినట్లు అని తెలిపారు. ముఖ్యంగా మైనింగ్ డంపు చేసిన ప్రాంతం అటవీ ప్రాంతం పరిధిలో లేదని ఓఎంసీ కంపెనీ ప్రాంతంలో ఉన్నదని ఆయన తెలిపారు. మైనింగ్ డంప్ ప్రాంతంలో పరిశీలిస్తే గత సంవత్సరం నుండి ఇక్కడ ఎలాంటి మైనింగ్ అక్రమ రవాణా జరగలేదని కొన్ని సాంకేతిక ఆధారాలతో తెలుస్తోందని ఆయన అన్నారు... అటవీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడి సహజ సంపదను దోచుకున్న అటవీ జంతువులను వేటాడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.. డీఎఫ్ఓ వెంట కళ్యాణ దుర్గం డిఆర్ఓ రామచంద్రుడు రాయదుర్గం డిఆర్ఓ దామోదర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.


ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో పర్యటిస్తున్న జిల్లా ఇంచార్జ్ అటవీశాఖ అధికారి చక్రపాణి

## శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి ఆలయంలో నవరాత్రి పూజలు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27 :**
బెళుగుప్పలోని శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి పూజలలో భాగంగా 6వ రోజు అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించి, నైవేద్యం సమర్పించారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు


ప్రత్యేక అలంకరణలో శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారు

## వీధి కుక్కల బెడద నివారించండి

జనసేనపార్టీ నాయకులు..

**పామిడి, సెప్టెంబర్ 27:**
ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వీధి కుక్కలను గ్రామానికి దూరంగా తరలించి ప్రజారోగ్యాలను కాపాడాలని శనివారం జనసేనపార్టీ శ్రేణులు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించారు. నాగిరెడ్డి కాలనీలో వీధికుక్కలు దాడి చేయటంతో 8 మంది చిన్నారులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్నారని వాపోయారు. వీధికుక్కలు ద్విచక్రవాహనదారుల వెంట పరుగులుతీస్తుండటం కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఫలితంగా అనేకమంది గాయాలపై హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్న సంఘటనలు అనేకం అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలను గ్రామానికి దూరంగా తరలించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు షేక్షావలి, లాలుస్వామి, వడ్డే రాము కత్రిమల సుబ్బు, సతీష్, జమీర్, సూర్య, ఖాజా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


గ్రామపంచాయతీ అధికారికి విన్నవిస్తున్న జనసేనపార్టీ నాయకులు

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శ్రీ గౌరీ దేవి అమ్మవారు..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27:**
బెళుగుప్పలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కలశాన్ని ఏర్పాటు చేసి గౌరీదేవి ని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ గౌరీ దేవి అమ్మవారు. నవరాత్రి పూజల్లో పాల్గొన్న మహిళలు

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో శ్రీ తగ్గుపర్తమ్మ

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో కులువైన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం 6వ రోజు శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయమే అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు


తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్న పి వెంగన్నపల్లి గ్రామస్తులు

## స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదని తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు

పి.వెంగన్న పల్లి గ్రామస్తులు..

**యాడికి, సెప్టెంబర్ 27 :**
యాడికి మండల పరిధిలోని పివెంగన్నపల్లి గ్రామానికి చెందిన 29 కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వం నూతనముగా మంజూరు చేసిన రేషన్ స్మార్ట్ కార్డ్ గ్రామంలో 29 కుటుంబాలకు రాలేదని శనివారం యాడికి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ వ్యవస్థలోని సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామలలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ నిరాటంకంగా నిర్విఘ్నంగా నిర్వర్తిస్తున్నారు. అయితే యాడికి మండలం పి వెంకన్న పల్లి గ్రామంలో 29 కుటుంబాలు తమకు కార్డు రాలేదని సచివాలయ సిబ్బంది వద్ద మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. అయితే తమకు సంబంధించిన రేషన్ స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయా, లేక మంజూరు కాలేదా, మంజూరైన కూడా తమకు పంపిణీ చేయలేదా.... అని అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. పి వెంగన్న పల్లి గ్రామానికి చెందిన వీరంతా వైకాపా మద్దతుదారులు కావడంతో స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదా, ఆ పార్టీ మద్దతు దారులు కావడంతో ఉద్దేశంతోనే నిలిపివేశారా, రేషన్ కార్డులు వచ్చాయా లేక వచ్చిన వాటిని పక్కన పెట్టారా లేక రాకపోవడానికి కారణం ఎందుకు అని అధికారులను వివరణ కోరారు . అయితే తనకు ఇచ్చిన ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని ఆయన వారికి సమాధానం ఇవ్వడం గమనార్హం .


తోపుదుర్తి గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు

## తోపుదుర్తి పీ.యాలేరులో యూరియా పంపిణీ

**ఆత్మకూరు, సెప్టెంబర్ 27 :**
మండల పరిధిలో రైతులు యూరియా దొరక్క ఇబ్బందులు పడుతుంటే మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవతీసుకొని ఆత్మకూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం మండల పరిధిలోని తోపుదుర్తి, పి.యాలేరు గ్రామాల్లో రైతులకు అధికారులు యూరియా పంపిణీ చేశారు, రైతులు యూరియా దొరకలేదని ఎవరు నా దృష్టికి తీసుకురాకూడదని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో రైతులకు సరిపడినంత యూరియాను అన్ని రైతు సేవా కేంద్రాల్లో నిలువ చేసుకోవాలని సూచించారు

## అన్నపూర్ణ దేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి దర్శనం

**యాడికి, సెప్టెంబర్ 27 :**
శరన్నవరాత్రులను పురస్కరించుకొని యాడికి మండలం కేంద్రంలోని మైన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాల్లో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం అమ్మవారి ఆలయంలో హెరీమం.దేవి అభిషేకం, రుద్రాభిషేకం. సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ, శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం, స్వస్తి వచనం, విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పెద్దమ్మ ఆలయ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.యాడికి లోని సొంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. కోన రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. అంబా భవాని ఆలయంలో ఆయా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.




అన్నపూర్ణ దేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి


పెద్దమ్మ తల్లి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## హనుమద్ వాహనంపై శ్రీ మహావిష్ణువు దర్శనం

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 27**
హనుమద్ వాహనం పై శ్రీ మహావిష్ణువు ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్ ఎఫ్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానం లో బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి మూలవిరాట్లకు విశేష అభిషేకాలను నిర్వహించారు సాయంత్రం హనుమద్ వాహనము పై సువర్ణ ఆభరణాలు వివిధ పుష్ప మాలలతో అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు




అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

## అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

**యాడికి, సెప్టెంబర్ 27 :**
శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా యాడికిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, మెయిన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయం, కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్యవీధిలో ఉన్న అమ్మవారిశాల లో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం నుండే అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాతకాలపు పూజ శ్రీ మహాగణపతి పూజ. దేవి అభిషేకం. రుద్రాభిషేకం. దీక్ష హెరీమం. దుర్గా, హెరీమం. నవగ్రహ జపాలు, సుందరకాండ పారాయణం. శ్రీ వాసవి దేవి సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి, దీర్ఘ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో ప్రత్యేక రంగురంగు పూలతో అలంకరించి పదోషకాల పూజ శ్రీ అన్నపూర్ణాదేవి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మవారు పల్లకి సేవ. వేద పరణం. విశేష హారతులు. మహా మంగళ హారతి. దీర్ఘ ప్రసాదములు పంపిణీ చేశారు. అయితే భక్తులు భారీ సంఖ్యలోచేరి అమ్మవారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

## లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన బూదిగుమ్మ శ్రీ పద్మావతి అమ్మవారు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని బూదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శనివారం ఆలయం ప్రధాన అర్చకులు వాసుదేవరాయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అంటే త్రిగుణాలకు అధిపతి అయిన దేవి మనసు, బుద్ధి, శరీరం, ఏది మనసులో తలుచుకుని ఏ పని తలపెట్టిన నిర్విఘ్నంగా నెరవేరాలని తల్లిని ప్రార్థిస్తూ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సకల సంపదల ఐశ్వర్యములు సకల విద్యలు కలిగేలా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..


ప్రత్యేక అలంకరణలో శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి
శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు

## స్వస్ నారి సశక్తి పరివార్ అభయాన్ వైద్య శిబిరం

**యాడికి, సెప్టెంబర్ 27 :**
మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో శనివారం స్వస్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈవీ దేవి ఆదేశానుసారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాలింతలు , గర్భవతులకు హిమోగ్లోబిన్ బీపీ, షుగరు, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఇక్కడికి వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. డ్రైడే ఫ్రైడే పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా జ్వరాలు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాత్రిపూట దోమతెరలు కట్టుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ఇంటి ఆవరణంలో వేపాకు పొగ వేసుకోవాలన్నారు. తాగి పడేసిన టెంకాయ బొండాల నందు తాగి పడేసిన టీ కప్పులు, ఇంటి ఆవరణలోని పూల కుండీల నందు ఎక్కువగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ అండ్ ఫిమేల్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్, శోభాకుమారి, ఏఎన్ఎంలు సరస్వతీ రాజామణి ఎం ఎల్ హెచ్ పిలు హర్షిత ,శ్వేతా మాధురి,అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


నిట్టూరు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య అధికారులు


అంగన్వాడి కార్యకర్తలు పోషకాహారంపై పరిశీలిస్తున్న వైద్య బృందం


శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

# సచివాలయ ఉద్యోగులతో చర్చలు జరపాలి

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..**

**నెల్లూరు, సెప్టెంబర్ 27:**
సచివాలయ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పరిస్థితి చాల దారుణంగా తయారైందని అన్నారు. వాలంటీర్లను తొలగించి ఆ పనులు అన్నింటిని సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారని, దీంతో సచివాలయ ఉద్యోగులకు పనిభారం ఎక్కువైందన్నారు. రోజుకో సర్వే పేరుతో సచివాలయ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని.. దీంతో ఒత్తిడి,అధిక పని భారం తట్టుకోలేక సచివాలయ ఉద్యోగులు .15 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. లక్షకి పైగా ఉద్యోగులు రోడ్డెక్కి నిరసన తెలియజేస్తుంటే.. ప్రభుత్వం వారిని పట్టించుకునే.. పరిస్థితి కనిపించడం లేదన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచిప్రభుత్వం తక్షణమే స్పందించి సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వారితో చర్చలు జరపాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ల పనులు అప్పగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ కేడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు మార్పు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అన్ని విభాగాల వారీగా ప్రమోషన్ చానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల వారిగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.


జిల్లా సబ్ జైళ్ల అధికారి రత్నరాజుకు మొక్క అందిస్తున్న దృశ్యం

# కావలి సబ్ జైలు సందర్శన

**జిల్లా సబ్ జైళ్ల అధికారి రత్నరాజు ..**

**నెల్లూరు, సెప్టెంబర్ 27:**
కావలి సబ్ జైలును సందర్శించిన జిల్లా సబ్ జైళ్ల అధికారి రత్నరాజును జిల్లా సెంట్రల్ జైళ్ళ సోషల్ ఇంకుబేషన్ కమిటీ సభ్యులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి కలసి సత్కరించినారు నూతనముగా జిల్లా సబ్ జైల్లో అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రత్నరాజు సమర్థవంతమైన అధికారిగా మంచి పేరు తెచ్చుకొని నెల్లూరు జిల్లాకు బదిలీపై వచ్చిన రత్నరాజును మర్యాదపూర్వకంగా కావలిలో కలిసి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కావలి సబ్ జైలు అధికారి చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.


ఆలయాన్ని దర్శించుకున్న ల్లా సబ్ జైళ్ల అధికారి రత్నరాజు

# హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**నెల్లూరు, సెప్టెంబర్ 27:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆత్మకూరు లోని వివిధ గ్రామాలలో ఎల్ ఈ డి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, ఏపీ ఎస్ ఎస్ ఎ సి ఎస్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు,డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను తెలియజేసారు. ఈ కార్యక్రమములో సార్డ్స్ స్టాఫ్ సుస్మిత, సునంద, కవిత, నూర్జహాన్, సుగుణ, ఉమ పాల్గొన్నారు.



ఎల్ఈడి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# వేమిరెడ్డి దంపతుల గొప్ప మనసు

**టీటీడీ ఉద్యోగులకు వస్త్రాల బహుకరణ ..**
**బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వస్త్రాలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు..**


టిటిడి సిబ్బందికి వస్త్ర వితరణ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు.

**నెల్లూరు, సెప్టెంబర్ 27 :**
టిటిడి సిబ్బందికి వస్త్ర వితరరణ చేసి మరోసారి వేమిరెడ్డి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న వేలమంది తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలవస్త్ర బహుకరణ చేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి దంపతులు.టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు టీటీడీ సిబ్బంది, వేద పండితులు, వాహన బేరర్స్,అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా విభాగాల ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వేద పండితులు,వాహన బేరర్స్, అర్చకులు వంటి వివిధ విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు.
శ్రీవారి ఆలయంలో వివిధ సేవలు చేసే సిబ్బందిని గుర్తించి ఎంతో గొప్ప మనసుతో వస్త్ర బహుకరణ చేపట్టిన వేమిరెడ్డి దంపతులకు టీటీడీ ఛైర్మెన్ బిఆర్ నాయుడు అభినందనలు తెలియ జేశారు. బ్రహ్మోత్సవాలు అంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమన్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు.
వేంకటేశ్వరస్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి నారాయణ అండ

**నెల్లూరు, సెప్టెంబర్ 27:**
సంతపేట మార్కెట్ సంతపేట మార్కెట్ వ్యాపారులకు మంత్రి నారాయణ అండగా నిలిచారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారిని అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక భరోసా కల్పించారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన బిజీగా ఉన్నప్పటికీ.తనక టిడిపి నేతలు ఇచ్చిన సమాచారంతో క్లాత్ మార్కెట్ వ్యాపారులకు చేయూతనందించానున్నారు. సంతపేట మార్కెట్ లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.. సమాచారం అందుకున్న వెంటనే మంత్రి నారాయణ టిడిపి నేతలను అలర్ట్ చేశారు.వారు ఘటన స్థలానికి చేరుకుని స్థానిక టిడిపి నాయకులకు సాయంతో మంటలను అదుపుచేశారు.. అయితే ఈ ప్రమాదంలో దాదాపు 8 షాపులు అగ్నికి ఆహుతిఅవ్వగా వారికి 50 వేలు లెక్కన ఆర్థిక సాయం ప్రకటించారు.. అదే స్వల్పంగా దెబ్బతిన్న మరో 12 షాపులకు 25 వేల రూపాయల లెక్కన, పొగలతో బీటలు వచ్చిన మరో 30 షాపులకు పదివేల రూపాయలు లెక్కన మంత్రి నారాయణ ప్రకటించారు.. యుద్ధ ప్రాతిపదికన కపిర శ్రీనివాసులు స్థానిక టిడిపి నాయకుల సాయంతో మరో లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేసరు.. వారికి ముందుగా బియ్యం బస్తాలు, దుస్తులను అందజేశారు..బాధితులుమంత్రి నారాయణకు స్థానిక టిడిపి నేతలకు ధన్యవాదాలు తెలిపారు.. విపత్కర పరిస్థితుల్లో తమను ఆదుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందిస్తున్న దృశ్యం

# గూడూరు జిల్లా ఏర్పాటు చేయాలి

**శాసనమండలిలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి**

**గూడూరు, సెప్టెంబర్ 27:**
గూడూరును ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అసెంబ్లీ సమావేశాలు చివరి రోజున శాసనమండలిలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కోరారు. రాష్ట్రంలో జిల్లాలు మండలాలు పేర్లు మార్పులు చేర్పుల కోసం మరియు చర్యలు అధ్యయనం కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలు మండలాలు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని సామాజిక,ఆర్థిక అభివృద్ధి కోసం అంతరాలు లేనివిధంగా ప్రాంతాలను నిర్దేశించాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. ఈ విధంగా చూస్తే జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయుటకు గూడూరు పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయి అని తెలిపారు. గూడూరు పట్టణం ప్రధాన కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే మరియు సదరన్ రైల్వే కలుపుతూ గూడూరు రైల్వే జంక్షన్ ఉందని,కృష్ణపట్నం పోర్టులోని సౌత్ పోల్ బెర్తులన్నీ గూడూరు నియోజకవర్గంలో ఉన్నాయని తెలిపారు.గూడూరు పట్టణం ఎన్ హెచ్-5 అనుకొని ఉంటుందని తెలిపారు.అలాగే గంట ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం సౌకర్యం ఉంటుందని తెలిపారు.చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ క్రింద ఉన్న 10,500 ఎకరాలు భూమి కూడా గూడూరు నియోజకవర్గంలో ఉందని తెలిపారు.తక్షణమే జిల్లా కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయుటకు భవనాలు మరియు ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.గతంలో గూడూరు రెవెన్యూ కేంద్రంగా 19 మండలాలతో అతిపెద్ద రెవెన్యూ కేంద్రంగా ఉన్నదని,అలాగే ఇప్పుడు 25 నుంచి 30 మండలాలకు దగ్గరగా ఉంటుందని తెలిపారు.
ఒకవేళ గూడూరు పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు వీలుకాని పక్షంలో,గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలపి కోరారు. గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని నాలుగు మండలాలు తీరప్రాంతంలో ఉన్నవి.గతంలో జిల్లా ప్రధాన కేంద్రమైన నెల్లూరుకి గూడూరు కేవలం 30 నుండి 50 కి.మీ దూరంలోఉండేది.కానీ ఇప్పుడు గూడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా అయినాక తీరప్రాంత గ్రామాలకు 120 నుండి 150 కిలోమీటర్లు దూరంలో ఉంది.ఇక్కడ నుండి ప్రజలు వెళ్లి వారి సమస్యలు చెప్పుకోవాలంటే చాలా అసౌకర్యంగా మరియు సామాన్యులకు ఆర్థిక ఇబ్బందిగా ఉందని,కావున గూడూరు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు,గూడూరు జిల్లా కేంద్రం కాని పక్షంలో జిల్లా నుండి మార్చి, జిల్లాలో కలపవలసిందిగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కోరారు.


శాసనమండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి

# జిఎస్టి 2.0 సద్వినియోగం చేసుకోవాలి

**జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు ..**

**నెల్లూరు, సెప్టెంబర్ 27:**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టి 2.0 ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. శజిఎస్టి. 2.0 పై కమర్షియల్ టాక్సెస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన పెంపొందించేందుకు శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ఫలాలను ప్రజలు,వ్యాపారవేత్తలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. జీఎస్టీ తగ్గుదల వలన కొన్ని నిత్యావసర వస్తువులు వైద్య సేవలో మందులు విలువలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ తగ్గుదల వలన సేవింగ్స్ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు పడ్డారు.
సుమారుగా ఆంధ్రప్రదేశ్లో 8000 కోట్ల రూపాయలు మేరా లబ్ధి చేకూరాలని ఉందని ఆయన అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుతల వలన చాలా వస్తువులపై విలువలు తగ్గనున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



జేసి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ

# ముఖ్యమంత్రి దృష్టికి గూడూరు నియోజకవర్గం సమస్యలు

**శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ..**

**గూడూరు ,సెప్టెంబర్ 27:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. టిడిపి ప్రభుత్వం హయాంలో గూడూరుకు మంజూరు చేసిన పంబలేరు బ్రిడ్జిని గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో చేయకుండా అసంపూర్తిగా వదిలేసిందన్నారు. 9 కోట్ల నిధులు మంజూరు చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరు 1వ పట్టణం, 2వ పటణాన్ని కలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్‌ను త్వరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వాకాడులో నిర్మించిన స్వర్ణముఖి బ్యారేజ్ కింద వాకాడు , కోట మండలాలలోని సాగు , తాగు నీటి అవసరాల కోసం కండలేరు డ్యామ్ నుండి 2 టిఎంసిల నీటిని విడుదల చేయించేలా ఆదేశాలివ్వాలన్నారు. వాకాడు, కోట మండలాల ప్రజలకు తాగు, సాగు నీరు అందించాలని కోరారు. కండలేరు జలాశయం, సత్య సాయి గంగ 7వ బ్రాంచ్ నుండి ప్రారంభమై 15 ఎల్ మేజర్ కాలువ నుండి 13 కి.మీ పొడవుతో గూడూరు నియోజకవర్గంలో సాగు నీరు అందించే నిలిచిపోయిన యల్లసిరి కాలువ పనులను పూర్తి చేయాలన్నారు. తద్వారా సుమారు 4818 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. ఆ పనులును పూర్తి చేయించాలని ముఖ్యమంత్రిని కోరారు.


ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి గూడూరు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

# విజ్ఞాన్‌లో ఉత్సాహంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్.ఐ.ఓ వరప్రసాద్ రావు**

**నెల్లూరు సెప్టెంబరు 27 :**
విజ్ఞాన్ జూనియర్ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 25 వసంతాల వేడుక (సిల్వర్ జూబ్లీ) ను శనివారం స్థానిక బోగోలు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఆర్.ఐ.ఓ వర ప్రసాద్ రావు, పొదలకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్, టిటిడి విజిలెన్స్ రిటైర్డ్ డీఎస్పీ తోట ప్రభాకర్ గౌడ్ , సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజర్ వాసిపల్లి శివా రెడ్డి , హాజరయ్యారు. కాలేజీ కరస్పాండెంట్ రెడ్డి.సుధాకర్ రెడ్డి, యాజమాన్యం గువ్వల.నారాయణ రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి ,ఎన్.వి.రెడ్డి అన్నం సుబ్బారావు, అకడమిక్ ఇన్చార్జ్ కృష్ణ , వైస్ ప్రిన్సిపాల్ ఏ. చంద్రశేఖర్ తో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం 25 వసంతాల సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదలకూరు మండలంలో 25 సంవత్సరాల పాటు విద్యనందిస్తూ,బాలికల అక్షరాస్యత ను పెంచుతూ,ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విజ్ఞాన్ కళాశాలయాజమాన్యాన్ని ,అధ్యాపకులను అభినందించారు. జూనియర్ విద్యార్థులకు అవసరమైన సలహాలను అందిస్తూ తమ లక్ష్య సాధనకు కృషిచేసే విధంగా దిశానిర్దేశం చేయడంలో సీనియర్ విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు.చదువుతోపాటు, ఆటపాటలు, క్రమ శిక్షణ, తీపి జ్ఞాపకాలతో జీవితంలో ముందుకు పోవాలని సూచించారు.చదువు కంటే సంస్కారం ముఖ్యమని, తల్లిదండ్రులు చదువుల విషయంలోఅబ్బాయిలు,అమ్మాయిలంటూ వ్యత్యాసం చూపకూడ దన్నారు.బాల్యం నుంచి ఉద్యోగం వచ్చే వరకు వివిధ వ్యక్తుల,ప్రముఖుల కెరీర్ లో ముఖ్య సంఘటనలు విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఎంపీసీ లో 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన డి నిత్య కృతిక, 466 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించిన తస్లీమా , సీఈసీ మండల ప్రథమ ర్యాంక్ సాధించిన నందినిలకు జ్ఞాపికలను,నగదు బహుమతులను అందజేశారు. స్వర్గీయ మూలంరెడ్డి.శేషారెడ్డి జ్ఞాపకార్థం జ్ఞ తెలుగులో 99 మార్కులు వచ్చిన విద్యార్థులకు తెలుగు ప్రతిభా పురస్కారంతో పాటు ,బహుమతులను అందజేశారు.విద్యార్థులు మంచి మానవీయ సంబంధాలకు ఇందోక పరిచయక వేదిక అని అన్నారు.విద్యార్థుల మధ్య సహృద్భావ వాతావరణం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మధ్యాహ్నం నుంచి విద్యార్థులు పలు సినీ గీతాలకు, జానపద గేయాలకు వేసిన డాన్సులు ,స్కిట్లు అందర్నీ అల్లరించాయి. ఈ కార్యక్రమం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వేదికల్లో మాట్లాడుతున్న వక్తలు

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసన్న

**నెల్లూరు, సెప్టెంబర్ 27 :**
నెల్లూరు రూరల్‌లోని నరసింహ కొండలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరిగిన కోవూరు ఏఎంసి మాజీ ఛైర్మన్ పొట్లూరు ప్రమీలమ్మ, పొట్లూరు సుబ్రహ్మణ్యం దంపతుల కుమారుడు వినేష్, శిరీష కళ్యాణానికి వైసీపీ రాష్ట్ర మాజీ పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, కోవూరు జడ్పీటీసీ సభ్యురాలు కవరగిరి శ్రీలత, జిల్లా పార్టీ వాలంటీర్ల విభాగం కార్యదర్శి కవరగిరి ప్రసాద్ పాల్గొన్నారు.


నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్న కుమార్ రెడ్డి


వివాహ వేడుకకు హాజరైన ప్రసన్న కుమార్ రెడ్డి

## దసరా సెలవుల్లో చదువుపై దృష్టి సారించండి

ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్..

**పెద్దపప్పూరు, సెప్టెంబర్ 27 :** దసరా సెలవుల్లో చదువుపై దృష్టి సాధించాలని పెద్దపప్పూరు, కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. విద్యాపరంగా ఎటువంటి సందేహం ఉన్న నిర్భయంగా తెలియజేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరు తేవాలన్నారు.



## వాల్మీకి ఉద్యోగుల దాతృత్వం

జాతీయ ఫ్లోర్ బాల్ క్రీడాకారిణి బోయ రోహిణికి ఆర్థిక చేయూత..

**బత్తలపల్లి, సెప్టెంబర్ 27:** క్రీడా ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తూ, ధర్మవరం పట్టణానికి చెందిన బోయ రోహిణి అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. బి. యస్ ఆర్. మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని, ఇటీవల జరిగిన ఫ్లోర్ బాల్ నేషనల్ గేమ్స్‌లో ప్రథమ స్థానం సాధించి, తదుపరి సింగపూర్‌లో జరగబోయే అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైంది. అయితే, నిరుపేద కుటుంబానికి చెందిన రోహిణికి ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని పాఠశాల ఉపాధ్యాయ బృందం గుర్తించింది. ఈ విషయం తెలుసుకున్న వాల్మీకి ఉద్యోగుల సంఘం, ధర్మవరం వారు వెంటనే స్పందించి, తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. రోహిణి క్రీడాకల ఆరిపోకూడదనే లక్ష్యంతో, వాల్మీకి ఉద్యోగుల సంఘం సభ్యులు ఏకమై రూ. 54,616/- ఆర్థిక సహాయాన్ని రోహిణి తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యుల దాతృత్వానికి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బి. ఈశ్వరయ్య, బి. కే. ముత్యాలప్ప, జిల్లా కోశాధికారి రామకృష్ణ, ధర్మవరం వాల్మీకి ఉద్యోగుల నియోజకవర్గం అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి రామ్ ప్రసాద్, అంగజాల రాజశేఖర్, బి. నాగరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, రోహిణి తల్లిదండ్రులు వాల్మీకి ఉద్యోగుల సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు.




జాతీయ క్రీడాకారిణి రోహిణితో వాల్మీకి ఉద్యోగుల సంఘం సభ్యులు

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**గుడిబండ, సెప్టెంబర్ 27:** మండల పరిధిలోని తిమ్మాలాపురం గ్రామంలో శనివారం రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ మేరకు మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు గ్రామంలో తెదేపా పార్టీ క్లస్టర్ ఇంచార్జి బీమారాజ్, వి ఆర్ ఓ ప్రమీళ ల ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి షాప్ డీలర్ అశ్వతప్ప, నాయకులు క్రిష్టప్ప, జయన్న రమేష్ జయన్న మహాలింగప్ప, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు



స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం



శ్రీ కాత్యాయని అమ్మవారిగా చాముండేశ్వరి, శివ బాలయోగి ఆశ్రమంలో శ్రీహరి అలంకరణ, శ్రీ లలితా కామేశ్వరి, శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో అమ్మవారు.

# గజలక్ష్మిగా సాక్షాత్కరించిన అమ్మవారు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 27** పాత ఊరు కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో జగజ్జనని వాసవి అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో నూతన కరెన్సీ నోట్లు భక్తులకు సాక్షాత్కరించారు. ఉమానగర్ శ్రీ రేణుక యల్లమ్మ నవధాన్యాల అలంకరణలో దర్శనమిచ్చారు. తపోవనంలో వెలసిన శ్రీ వేదగాయత్రీ దేవాలయంలో అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శేష వాహనంపై శ్రీ నారసింహాదేవి అలంకారంలో అమ్మవారు కరుణించారు. శ్రీ శివ బాలయోగి మహరాజ్ ఆశ్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలంకారం భక్తులను కరుణించారు. శ్రీ శ్రీ శ్రీ శృంగేరి శంకర మఠంలో శారదా పరమేశ్వరి ఇంద్రాణి అలంకారంలో భక్తులు కు దర్శనం ఇస్తోంది. యాగశాల యందు వేదపండితులు ద్వార గణపతి అధర్వన శీర్షి ము 21సార్లు, హోమం, సర్పసూక్త హోమమం. కలిశాలకు షోడషోప చార పూజ మరియు రుద్రాభిషేక పూర్ణాహుతి.మహా మంగళ హారతి ,సువాసిని చే లలిత సహస్ర నా పారాయణం చేసారు. తదుపరి పూర్ణణా హుతి. సాయకాలం ఊంజల్ సేవ, ప్రాకారోత్సవం నిర్వహించారు.




శంకర మఠంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



రేణుక యల్లమ్మ, శ్రీ వాసవీమాత, శ్రీ వేదమాత గాయత్రి దేవి,శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం, శ్రీ జ్ఞానపీఠంలో అమ్మవారికి అలంకారం

# ఎస్సీ కాలనీలో వేగవంతంగా అండర్ డ్రైనేజీ పనులు

స్వచ్ఛ భారత్ కార్మికులతో శుభ్రం చేయించిన టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27 :** బెళుగుప్ప ఎస్సీ కాలనీలో అండర్ డ్రైనేజ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య ప్రత్యేక శ్రద్ధతో డ్రైనేజ్ పనులను చేయిస్తున్నారు. ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన అండర్ డ్రైనేజ్ మురికి కాలువలో చెత్త, మురికితో పేరుకుని పోయి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.



బెళుగుప్ప ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ కాలువ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



బెళుగుప్ప ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ కాలువ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

పంచాయితీ అధికారులతో మాట్లాడి స్వచ్ఛభారత్ కార్మికులను తీసుకొని వెళ్లి గత రెండు రోజులుగా ఎస్సీ కాలనీలో బ్లాక్ అయిన అండర్ డ్రైనేజీలను జెసిబి తో దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నారు. అలాగే కాలనీలో ఇళ్ల వద్ద మురికి, చెత్త కుప్పలు, ఏర్పాటు చేయరాదని, చెత్తను స్వచ్ఛభారత్ కార్మికుల ఇంటి వద్దకు తీసుకుని వచ్చే బండిలో వేయాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. గతంలో పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసుల చొరవతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. డ్రైనేజ్ లోని మురికి కాలువ నీటిని కాలనీకి దూరంగా వెళ్లే విధంగా కాలువను తీసి, డ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తున్న మల్లికార్జున, పెద్ద తిప్పయ్యలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అమరాపురం, సెప్టెంబర్ 27:** అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటును మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి ఎస్సై ఇషాక్ బాషా, ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్, వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్ గ్లోరియర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో ఐక్యమత్యంతో ఆడాలని సూచించారు.. గెలుపొందిన విజేతలకు ప్రథమ జట్టుకు 20వేల 101 రూపాయిలు, కే.ఎన్.ఎం. శివకుమార్ యాదవ్, రెండో స్థానంలో విజయం సాధించిన జట్టుకు 15 వేల101 రూపాయలు



ముఖ్య అతిథులకు సన్మానం చేస్తున్న నేతలు

బాలాజీ ఇస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్య అతిథులకు సన్మానం చేశారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# చురుగ్గా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**అగళి, సెప్టెంబర్ 27 :** మండల పరిధిలోని కోడి పల్లి పంచాయతీ హనుమనపల్లి గ్రామంలో మడకశిర శాసనసభ్యుల ఎం స్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాలమేరకు ఎంపీపీ రేణుక కామరాజ్ ఆధ్వర్యములో శనివారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను చురుకుగా పంపిణీ చేసారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ" ఆంధ్రప్రదేశ్ లోని స్మార్ట్ రేషన్ కార్డుల ప్రజలకు ఇవ్వడం వల్లన అనేక ప్రయోజనాలు, పారదర్శకత పెరుగుతాయన్నారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ సరుకులు పొందవచ్చుని, అవినీతికి తావులేకుండా, డిజిటల్ ట్రాకింగ్ ఉంటుందని అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లభిస్తాయన్నారు. అలాగే సచివాలయాల ద్వారా కార్డుల మార్పులు, దిద్దుబాట్లు చేసుకోవచ్చు" అని ప్రజలకు




స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎంపీపీ రేణుక కామరాజ్ ఎంపిటిసి లక్ష్మమ్మ చంద్రప్ప పంచాయతీ కన్వీనర్ మల్లన్న యువ నాయకులు రఘు భూతరాజు తదితరులు పాల్గొన్నారు



స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



రామచంద్ర నగర్‌లోని బాబా మందిరంలో అమ్మవారు

## సాయిబాబా దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 27:** రామచంద్ర నగర్ షిరిడి సాయిబాబా దేవాలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిమూర్తి నగర్ లోని వేమన టెలిఫోన్ భవన్ వద్ద ఉన్న బాబా మందిరంలో అమ్మవారు పట్టు వస్త్రాలని అలంకరించుకొని భక్తులకు దర్శనమిచ్చారు.



వేమన టెలిఫోన్ భవన్ వద్ద బాబా మందిరంలో అమ్మవారు

## ఉపాధి పనులు పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్

**ఆత్మకూరు, సెప్టెంబర్ 27** ఆత్మకూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన, పండ్ల మొక్కల పెంపకం, పశువుల షేడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్‌ను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్ శనివారం పరిశీలించారు. స్ట్రక్చర్, పశువుల నీటి తొట్టె పనులను డ్వామా పీడీ సలీం బా, ష ఆత్మకూరు మండల కేంద్రంలో పరిశీలించారు. వీరి వెంట ఎంపిడిఓ, ఏపిఓ, ఈసి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు



ఉపాధి పనులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్

## శ్రీ మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27:** బెళుగుప్ప మండలం పరిధిలోని నరసాపురం గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. పూజల్లో భాగంగా శనివారం ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ఆకు పూజ, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..



ప్రత్యేక అలంకరణలో శ్రీ మారెమ్మ దేవి

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**బెళుగుప్ప, సెప్టెంబర్ 27:** బెళుగుప్ప మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన వెన్నుపూసల సుజాత (49) తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది .ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బెళుగుప్ప ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. చికిత్స పొందుతూ శు క్రవారం రాత్రి మృతి చెందిందనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు తమ్ముడు నాగేష్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ తెలిపారు.



మృతి చెందిన సుజాత ( ఫైల్ ఫోటో )

# ఆదోనిలో కుంభవృష్టి

**వరద బీభత్సం ..**
**నిండిన రామ జల చెరువు..**
**పొంగిన వరద ..**
**ఇళ్లల్లోకి వరద నీరు ..**
**జనం కష్టాలపాలు ..**
**వరద నీటితో రోడ్లు ..**
**ప్రజల ఇబ్బందులు ..**
**12. 6 సెంటీమీటర్ల వర్షం ..**

**ఆదోని సెప్టెంబర్ 27:**
ఆదోనిలో కుంభవృష్టి కురిసింది. ఎడతెరిపిలేని వర్షం పగలు, రాత్రి కురవడంతో ఒక్కసారిగా రామ జల చెరువు పూర్తిగా నిండి అలుగు పైనుంచి ఆవు దూడ వంకవైపు వరద ప్రవాహం పరవళ్ళు తొక్కుతూ ప్రవహించింది. ఒకేసారి 126. 2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వరద నీరు ప్రవాహం పెద్ద ఎత్తున రావడంతో పెద్ద ఎత్తున ఒక్కసారిగా ఆవు దూడ వంక పరివాహక ప్రాంతంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, జడ్పీ గెస్ట్ హౌస్ గుడిసె ప్రాంతాలు, జీరంగి గడ్డ, కౌడల్ పేట, కార్వన్ పేట,చాకలి వీధి, జంకం వాడి, మేతర్ మసీద్, వడ్డె గేరి, బోయ వీధి, బొబ్బలమ్మ గుడి ప్రాంతం, కూని ముళ్ళ, కుంభర గేరి, కాజీపుర, మొదలగు ప్రాంతాలలో ఇళ్లల్లోకి రాత్రిపూట వరద నీరు వెళ్లి ప్రజలను నిద్ర లేకుండా చేయడం కాకుండా ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు, వస్తువులు వంట సామాగ్రితో పాటు అనేక వస్తువులు వరద నీటిలో కొట్టుకొని పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఒకే మాసంలో రెండు సార్లు వరద నీరు వల్ల నష్టపోయామని ఆయా ప్రాంతాల ప్రజలు అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. మరోవైపు కొండ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీరు మండగిరి వంకను వరద నీటితో ముంచెత్తడం జరిగింది. వరద నీరు వల్ల పట్టణంలో ఉన్న తిరుమల నగర్, శివ శంకర్ నగర్, మండగిరి, ఇంద్రానగర్, పంజరపోలు, ప్రాంతాలలో ఒక్కసారిగా వరద నీరు ఇళ్లల్లోకి వెళ్లి ఆ ప్రాంతం ప్రజలు వరద నీటితో అతలాకుతలం కావడం జరిగింది. కట్టుబట్టలతో మిగిలినట్లు శివశంకర్ నగర్ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున వాపోయారు. ఎమ్మెల్యే పార్థసారథి ఈ ప్రాంతం ప్రజల బాధలను పట్టించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక బిజెపి నాయకులు విట్టా రమేష్ శివశంకర్ నగర్ ప్రజలకు భోజన ఏర్పాట్లు చేశారు. చాలా ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయం కావడం జరిగింది. రామజల నుంచి వస్తున్న వరద నీరు ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ రోడ్లన్నీ కూడా జలమయం చేశాయి. మధ్యాహ్నం వరకు హౌసింగ్ బోర్డ్ కాలనీ నుంచి ఆవు దూడ వంక దాటడానికి వీలు లేకుండా పోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విధంగా ఆదోని పట్టణంతోపాటు మొత్తం గ్రామాలలో కురిసిన వర్షాలకు గ్రామాల్లో కూడా వంకలు, వాగులు పొంగి ప్రజలు ఇబ్బందులు పడడం జరిగింది. పెద్ద హరివాణం, ధనాపురం నుంచి హొళగుందకు వెళ్లే రోడ్లో వంకలు వాగులు, పొంగి ప్రవహించాయి. గర్జివంక, ఏడు మూరీల వంక వరద నీటితో ప్రవహించడం వల్ల ఆయా గ్రామాల్లో కూడా రాకపోకలకు అంతరాయం కలిగింది. మున్సిపల్ కమిషనర్ కృష్ణ వరద నీరు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. రామజల చెరువు నిండి ప్రవహిస్తుంది కాబట్టి ఎవరు కూడా ఆ పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని వన్టౌన్ సిఐ శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదోని సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పట్టణంలో వరద నీటికి నష్టపోయిన అన్ని ప్రాంతాలను కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ఉన్న ప్రజలకు మున్సిపల్ హై స్కూల్, నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ లలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేశామని ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వారు అక్కడ వసతి పొందవచ్చునని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఒకే నెలలో రెండుసార్లు వరదలు రావడం వల్ల ఆదోని పట్టణం లోతట్టు గ్రామాల ప్రజలు చాలా నష్టాలకు గురయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజల కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నేతలు ఆదోని పట్ల ఎంత నిర్లక్ష్యం చెబుతున్నారో వరద నీరు రోడ్లలో ప్రవహిస్తున్న వరదనీరే సాక్ష్యం.

***భారీగా దెబ్బతిన్న పంటలు .. రైతుల ఆందోళన***
ఆదోని డివిజన్లో ఉన్న మొత్తం తొమ్మిది మండలాలతో పాటు


కౌడల్ పేట ప్రాంతంలో ఇండ్ల మధ్య నుంచి వంకల పారుతున్న వరద నీరు

ఆదోని పట్టణంలో కూడా భారీ వర్షాలు కొరడంతో జనజీవనం అతలాకుతలమైంది. పంటలు భారీగా దెబ్బతిన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులపాటు వర్షాలు పడతాయని లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమంతంగా ఉండాలని అధికారులు పేర్కొనడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పత్తి, వేరుశెనగ , ఇతర పంట లో భారీ ఎత్తున నష్టపోయినట్లు అనేక గ్రామాల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోనిలో 126.2 ఎం ఎం, మంత్రాలయంలో 99.4 మిల్లి మీటర్లు, ఎమ్మిగనూరులో 88 మిల్లి మీటర్లు, నందవరం మండలంలో 85.6 మిల్లీమీటర్లు, గోనెగండ్ల మండలంలో 83.6 మిల్లీమీటర్లు, పెద్దకడబూరు మండలంలో 76.4 మిల్లీమీటర్లు, కౌతాళం మండలంలో 66.2 మిల్లీమీటర్లు, కోసిగి మండలంలో 50.2 మిల్లీమీటర్లో, హొలగుంద మండలంలో 46.4 మిల్లీమీటర్ల వర్షం పడింది. డివిజన్ మొత్తం మీద 72 2 మిల్లీమీటర్ల వర్షం కురవడం జరిగింది. భారీ వర్షం వల్ల వాగులు, వంకలు చెరువులు నిండి ప్రవహిస్తున్నాయి.


ఇళ్లల్లోకి వెళ్లిన నీరు

***అధికారులు అప్రమత్తంగా ఉండాలి..***
***సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్..***

ఆదోని డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరుస వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. శుక్రవారం ఆదోని పట్టణంలో లోతట్టు ప్రాంతాలను ఎన్జీవో కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, కునిమల, కౌడల్ పేట్ ప్రాంతాలను అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ తో మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణను కట్టుదిట్టంగా చూసుకోవడమే కాకుండా అవసరమైన చోట్ల తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సమాచారం చేరే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందస్తుగానే సిద్ధం చేసి, అవసరం వచ్చినపుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారుల సమన్వయం అత్యవసరమని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే పరిస్థితుల్లో వాహన రాకపోకలు నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఫీల్డ్లో అప్రమత్తంగా ఉండాలని, లోపాలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎటువంటి అజాగ్రత్త వహించకుండా. అధికారులు క్షణ%శీ%క్షణం పరిస్థితిని సమీక్షిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని. వర్షాలు తగ్గుముఖం అయ్యేంతవరకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అని స్పష్టం చేశారు.


రోడ్లు జలమయమైన దృశ్యం


నిండుకుండలా రామజల చెరువు


వరద నీటిలో అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు ఇస్తున్న మున్సిపల్ కమిషనర్







మోకాలు లోతు వరద నీటిలో కౌడల్ పేటలో మున్సిపల్ కమిషనర్


కూనిమల్ల ప్రాంతంలో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

# ఘనంగా గుర్రం జాషువా జయంతి

**ఆదోని, సెప్టెంబర్ 27:**
ఆదోనిలో సాహితీ స్రవంతి లలిత కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో కవికోకిల గుర్రం జాషువా 131 వ జయంతి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో లలిత కళా సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లారెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా ఎంతో గొప్ప కవి అని అన్నారు. క్రీస్తు చరిత్ర గబ్బిలం, ముంతాజ్ మహల్, స్వప్న కథ, కాందిశీకులు వంటి ఎన్నో గొప్ప రచనలు రచించాంన్నారు. గబ్బిలం రచనలో వాక్కున రాణి ముదురు తమస్సులో మునిగిపోయిన కొత్త సమాధి ఇట అస్పృశ్యత సంచరించుటకు తావే లేదు చతురాంబోది పటేత భూగోళయ రక్షా దక్ష నానాటను పరిపాటి వంటి ఎన్నో పద్యాలు సత్య హరిచంద్ర నాటకంలో బలిజేపల్లి లక్ష్మీకాంతం పంతులు పద్యాలతో పాటు కాటికాపరిగా సత్య హరిశ్చంద్రులకు ఈ పద్యాలు వేయడం వల్ల ఆ నాటకానికి ఇంకా ఎంతో విశిష్టత సంతరించుకున్నారన్నారు. అలాంటి గొప్ప పద్యాలు కావ్యాలు రచించిన జాషువా జయంతి వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కళాకారులను సత్కరించాలని ప్రశంసా పత్రాలను అందించాలన్నారు. రాజు మరణించే ఒక తార రాలిపోయే సుఖవి మరణించే ఒక తార గగనం ఎక్కి కవిత గేది కాదు అనర్థం విశ్వ నరుడను నేను వంటి ఎన్నో గొప్ప వాక్యాలను కావ్యాలను కవితలను రచించిన మహాకవి జాషువా అన్నారు. సమాజం కోసం ఎన్నో కవిత్వాలు కావ్యాలు రచించిన జాషువా శారీరకంగా లేకపోయినా వారి కావ్యాలు ఈ లోకం ఉన్నంతవరకు జీవించే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి డివిజన్ అధ్యక్షులు సక్రి భాస్కర్ ,తెలుగు పండిట్ భాస్కర్, దస్తగిరి, రంగస్థల కళాకారులు ప్రముఖ హార్మోనిస్ట్ అబ్దుల్లా, ప్రముఖ రంగస్థల కళాకారులు మొలగోలి రవికుమార్, చిట్టిబాబులు పాల్గొన్నారు. రవికుమార్ పౌరాణిక నాటకాలలో శ్రీరాముడు శ్రీకృష్ణుడు గాను పాడి ప్రేక్షకులను మనలను పొందుతున్నారు. అదేవిధంగా చిట్టిబాబు గయోపాఖ్యావంతుడుగాను ముఖ్యంగా సత్య హరిచంద్ర పాత్రను పోషిస్తూ జాషువా పద్యాలను ఎంతో చక్కగా ఆలపిస్తూ ప్రేక్షకులు మనలను పొందుతున్నారు. ఈ సందర్భంగా జాషువా పద్యాలను వినిపించారు. ఇలాంటి కవులను స్ఫూర్తిగా తీసుకొని నేటి నవయుగ కవులు కూడా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజికత్వం కోసం సమసమాధ్య నిర్మాణం కోసం సమాజంలో నైతిక విలువలు పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇలాంటి కవులు కళాకారుల మార్గంలో నడిచినప్పుడే మంచి సమాధి నిర్మాణం ఏర్పడుతుందన్నారు.



# సంగం డైయిరి ఛైర్మన్‌కు అభినందనలు


**గుంటూరు సెప్టెంబర్ 27:**
సంగం డైయిరి ఛైర్మన్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గోపాలకృష్ణ నాయకత్వంలో సంగం డైయిరి అత్యున్నత ప్రమాణాలతో తయారు చేస్తున్న నెయ్యిని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం కు సరఫరా చేయడం గర్వ కారణమన్నారు.

# వైభవంగా పుష్ప పల్లకి సేవ

## కాత్యాయని అలంకారంలో భ్రమరాంబ దేవి .. హంస వాహనంపై ఆదిదంపతులు ..

**శ్రీశైలం, సెప్టెంబర్ 27:**
శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజైనా శనివారం నాడు శ్రీ భ్రమరాంబ దేవి కాత్యాయంగా అలంకారంలో శివపార్వతులు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మహోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు అనంతరం సాయంకాలం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక పూలతో నూతన వస్త్రాలతో అలంకరింప చేయించి అలంకరణ పూజలను అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు .ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్ప పల్లకిలో వేచింపజేయించి శ్రీశైలం పురవీధుల్లో పుష్ప పల్లకి మహోత్స వాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు .ఈ పుష్ప పల్లకిని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివార్ల గ్రామోత్సవం అర్ధరాత్రి వరకు పుష్ప పల్లకిపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పుష్ప పల్లకిని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్ల పుష్ప పల్లకి గ్రామోత్సవాన్ని తిలకించి ఆధ్యాత్మిక భావనకు లోనైనారు.





కాత్యాయని అలంకారంలో భ్రమరాంబ దేవి . హంస వాహనంపై ఆదిదంపతులు



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చక స్వాములు





గ్రామోత్సవంలో కళాకారుల విన్యాసాలు

# విరూపాక్ష దంపతులకు ఘన సత్కారం

**ఆదోని, సెప్టెంబర్ 27:**
రక్తదాత మానవతావాది సమాజ సేవకులు మంచికి మారుపేరు నిరుపేదల కల్పతరువు విరుపాక్షి స్వామి ఇటీవల వివాహం చేసుకున్న సందర్భంలో నటరాజ స్వామి, కుమార్ ఈరన్న, డాక్టర్ జి నల్లారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వం ఉన్న మహామనిషి తమ మధ్య ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు. విరుపాక్షి స్వామి ఎన్నో వేల మందికి రక్తం ఇవ్వడమే కాకుండా ఎంతోమందితో రక్తం ఇప్పించి వేల ప్రాణాలను కాపాడారన్నారు. అయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని, వివాహ జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.



విరూపాక్ష దంపతులను కలిసిన దృశ్యం



# ఘనంగా చౌడేశ్వరి వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ వార్షికోత్సవం

**తనకల్లు, సెప్టెంబర్ 27 :**
తనకల్లు మండలం చౌడేశ్వరి వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ 8వ వార్షికోత్సవ మహాసభ అధ్యక్షురాలు తోట సరోజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2025 - 2026 సంవత్సర కార్యచరణ ప్రణాళికలో భాగంగా రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని పంటలు వేసే విధంగా ప్రోత్సహించటం, రైతులకు రుణాలు, రికవరీ, ఎఫ్‌పిజి సంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహించాలని, పుస్తక నిర్వహణ సరిగా చేయాలని, ఎఫ్‌పిజి సంఘాల్లో లేని సభ్యులను చేర్పించాలని, రైతులకు ఎఫ్‌పిసి,పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఎం ఎల్‌హెచ్ రామ్మోహన్, పిఎంఎస్ వృత్తి సంస్థ గోపినాథ్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఒడిసి క్లస్టర్ రవీంద్ర, ఎపిఎం జయంతి, ఎఫ్‌పిఓ రమణప్ప, ఎఫ్‌పిఓ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి సిసిలు, అకౌంటెంట్, ఆర్‌ఎంలు, బిఒడి సభ్యులు, విఓఎ, ఎపి సిఎన్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ మహిళా రైతు చీకటిమనపల్లి సరోజమ్మ, ఆదర్శ రైతు సిఆర్ పల్లి విజయకుమార్ రెడ్డికి సన్మానం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడి నరసయ్య. పాల్గొన్న సభ్యులు

# ఆలయాల్లో శరన్నవరాత్రి ప్రత్యేక పూజలు

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి గరుడ వాహనం,. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి శ్రీ సరస్వతీ దేవి అలంకరణ. .


**అమరాపురం, సెప్టెంబర్ 27:**
అమరాపురంలోని శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి గరుడ వాహనం అలంకరణ అర్చకులు శ్రీనిధి బట్టర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి సరస్వతీ దేవి అలంకరణ అర్చకులు హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో అభిషేకం వివిధ రకాల పూజలు చేసి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి శ్రీ సరస్వతీ దేవి అలంకరణ
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి గరుడ వాహన పేవ

# ప్రత్యేక అలంకరణలో కొల్లాపూరి మహాలక్ష్మి, కాళికాంబ కామటేశ్వర స్వామి

**రొళ్ల, సెప్టెంబర్ 27 :**
మండల పరిధిలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆధ్యాత్మిక మహాక్షేత్రంగా వెలుగొందుతున్న రత్నగిరి శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి తోపాటు శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామికి నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం విశేష అలంకరణలతో ముస్తాబు చేశారు.అమ్మవారిని వివిధ రకాల పూలతో ఆరవ రోజు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..



సరస్వతి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చిన కొల్లాపూరి మహాలక్ష్మి
ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిన కాళికాంబ కమిటేశ్వర స్వామి

# ధాన్యలక్ష్మిగా గంగామాత

**ఆదోని, సెప్టెంబర్ 27:**
ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని మాతను శనివారం రోజు ధాన్య లక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరించారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావులో అలంకరించడం జరిగింది. ధాన్యలక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి జరిగిన కార్యక్రమంలో మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.








## గాడ్ ఆఫ్ ఫియర్ .. దేవర -2

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.

# ట్రిపుల్ ఎక్స్ సీక్వెల్‌లో దీపికా



తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు షూటింగ్ సమయం కూడా కలిసి వస్తుందంటోంది.త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.

## తుదిదశకు ది రాజాసాబ్ మూవీ



1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు- బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## ది ప్యారడైజ్ మూవీలో మోహన్ బాబు



కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.



## కలలో కూడా ఊహించలేదు

కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.